మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను కొనసాగించాలి

### మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిర బోయి



జయశంకర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 6 ప్రభాతవార్త:** తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించుకుంటూ, తెలంగాణ భావజాల వ్యాప్తికి జయశంకర్ తన జీవితాన్ని ధారపోశారని ఆయన సేవలను కొనియాడారు. ప్రత్యేక రాష్ట్రసాధనకు జయశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.ప్రొ॥ జయశంకర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగిం చాలని అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో కలెక్టరేట్ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెటర్నరీ అధికారి డా.మధు సూదన్ గౌడ్, డిపిఆర్ఓ శ్రీనివాస్,జిల్లా వెనుక బడిన తరగతుల అభివృద్ధి అధి కారిణిఇందిర,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ ఇస్రా నాయక్, కలెక్టరేట్ ఏ.ఓ.సువర్ణ రాజ్,టి.ఎన్.జి.ఓ అధ్యక్షులు రాజీవ్ రెడ్డి ఉన్నారు.

# తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొ॥కొత్తపల్లి జయశంకర్

### వనపర్తిజిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న కలెక్టర్

**వనపర్తి ఆగస్టు 6 ప్రభాతవార్త :** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఆవరణలో నిర్వహించిన ప్రొ॥ జయశంకర్ జయంతి వేడుకలకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్ రెవెన్యూ కీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య పాల్గొని నివాళులు అర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం అహర్నిశలు పాటుపడిన గొప్పవ్యక్తి జయశంకర్ అని కొనియాడారు. స్వరాష్ట్ర ఏర్పాటే ఏకైక లక్ష్యంగా తెలంగాణ భావజాల వ్యాప్తికి నిరంతరం కృషి చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఏవో భాను ప్రకాష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సాధనకు తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి జయశంకర్

### గద్వాల జిల్లా కలెక్టర్ బియం సంతోష్



జయశంకర్ చిత్ర పటానికి నివాళ్ళు అర్పిస్తున్న కలెక్టర్ సంతోష్

**గద్వాల టౌన్ , ఆగస్టు 6, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర సాధనకు తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఆవరణలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనే శ్వాసగా, ఆశయంగా భావించి తన జీవితాంతం తెలంగాణ రాష్ట్రం సాధన కోసం పోరాడిన గొప్ప యోధుడు ప్రొఫెసర్ జయశంకర్ అని అన్నారు. ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఉద్యమ నాయకుడిగానే కాక, తెలంగాణ ఆత్మగౌరవాన్ని పరిరక్షిస్తూ,రాష్ట్ర భవిష్యత్ దిశను సైద్ధాంతికంగా నిర్దేశించిన మహా మేధావి అని కొనియాడారు. కొత్తపల్లి జయశంకర్ జీవితాంతం తెలంగాణ హక్కుల కోసం పోరాడిన మహానేతలలో ప్రముఖులుగా నిలిచారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి నుషిత, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి విద్యా కళాశాల భవన మరమ్మతులకు నిధులు

**వనపర్తి,ఆగస్టు 6 ప్రభాతవార్త :** పట్టణంలోని వృత్తి విద్యా కళాశాఖ భవన మరమ్మతులకు రూ. 20 లక్షలు మంజూరు చేయడం జరిగింది. ఇందులో కలెక్టరేట్ నుండి రూ.10లక్షలు మరో పది లక్షలు ఇంటర్మీడియట్ బోర్డు నుండి మంజూరు అయ్యాయి. మరమ్మతు పనులు దగ్గరుండి పకడ్బందీగా చేయించుకోవాలని, విద్యార్థులకు అసౌకర్యం కలుగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం కలెక్టర్ పట్టణంలోని వృత్తి విద్యా కళాశాలను సందర్శించారు. తరగతి గదులు పరిసరాలు పరిశీలించిన కలెక్టర్ కళాశాలకు అవసరమైన మరమ్మతులు దగ్గరుండి చేయించుకోవాలని ప్రిన్సిపాల్‌ను – మిగతా 2లో..



కళాశాల మరమ్మతులపై ప్రిన్సిపాల్‌ను వివరాలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్

## బలవంతపు భూసేకరణపై..

# తిరగబడ్డ రైతులు...



సర్వేను అడ్డుకుంటున్న రైతులు

- నారాయణపేట కొడంగల్ ప్రాజెక్ట్‌కు మేము వ్యతిరేకం కాదు...
- మాకు సరియైన నష్టపరిహారం ఇవ్వాలి
- కొడంగల్ భూములకు అధిక ధర మాకెందుకు ఇవ్వడం లేదు..
- మార్కెట్ ధర చెల్లించాలన్న కానుకుర్తి రైతులు

**నారాయణపేట ప్రతినిధి, ఆగస్టు 6 ప్రభాత వార్త:** మాకు న్యాయమైన పరిహారం ఇవ్వండి ప్రాజెక్టు నిర్మాణం పనులను ప్రారంభించుకోండి బలవంతపు భూ సేకరణ సర్వేలు ఆపాలంటూ కానుకూర్తి రైతులు అధికారులను వెనక్కి పంపారు. దామరగిద్ద మండలం మల్ రెడ్డి పల్లి గ్రామ శివారులో నారాయణపేట కోడంగల్ ఎత్తిపోతల పథకం భాగంగా బుధవారం రోజు అధికారులు సర్వేకు దిగగా భూ నిర్వాసితులకు న్యాయం చేసేదాకా సర్వే చేయొద్దని అడ్డుకోవడం జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి నారాయణపేట కొడంగల్ నాకు రెండు కళ్ళు గా అని చెప్పి ఈ రోజు కొడంగల్ భూనిర్వాసితులకు అధిక ధర చెల్లించి మా నారాయణపేట జిల్లా రైతులకు ఎందుకు తక్కువ ధర ఇస్తున్నారని అధికారులను నిలదీశారు. ఇక్కడ ప్రాంతంలో రైతులకు ఉపాధి కుటుంబాన్ని బతికించుకోవాలన్న వ్యవసాయ భూమి ఒక్కటే దిక్కు భూమి కోల్పోయి భవిషత్ ఎలా బ్రతికేది ప్రాజెక్ట్ కింద భూమిని కోల్పోయిన రైతు కుటుంబానికి కనీసం ఇంటికి ఒక ఉద్యోగం ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో రెవెన్యూ, పోలీస్ అధికారులు వెనుదిరిగారు మధ్యాహ్నం రెండున్నర గంటలకు దామరగిద్ద మండల కార్యాలయంలో సమావేశం నిర్వహిస్తున్నామని ఆర్డిఓ రామచంద్రనాయక్, డి.ఎస్.పి లింగయ్య తెలిపారు. భూనిర్వస్థల సంఘం అధ్యక్షులు జి వెంకట్రామిరెడ్డి సలహాదారులు గోపాల్ పాల్గొని మాట్లాడుతూ భూ నిర్వాసితులకు న్యాయం చేసే వరకు పనులు ప్రారంభించవద్దని అధికారులకు తెలియజేశారు. మార్కెట్ ధరకనుగుణంగా భూనిర్వశితులకు ఎకరముకు 50 లక్షలు రూపాయలు చొప్పున పరిహారము ఇవ్వాలని కోరారు. అధికారులు సర్వే దిగుతున్నారు అని రైతులకు భూ నిర్వాసితులకు తెలియగానే మల్ రెడ్డి పల్లి, కానుకుర్తి గడి మున్కన్ పల్లి భూ నిర్వాసితులు పెద్ద ఎత్తున మల్ రెడ్డి పల్లి చెరువు దగ్గరికి చేరుకున్నారు మాకు న్యాయం చేసే వరకు సర్వే చేసేది లేదని రైతులు అడ్డంగా కూర్చున్నారు. బలవంతంగా భూమిని సేకరించడాన్ని ఆపాలని అనేక రైతు సంఘాలు, రాజకీయ పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. 2013 భూసేకరణ చట్టాన్ని అమలు చేయాలని, రైతులకు సరైన పరిహారం చెల్లించాలని వారు కోరుతున్నారు. కొడంగల్ ఎత్తిపోతల పథకం భూనిర్వాసితులు భూమిని కోల్పోతున్న రైతులు న్యాయమైన పరిహారం కోసం ఆందోళన చేస్తున్నారు. రైతులు, రైతు సంఘాలు, రాజకీయ పార్టీలు బలవంతంగా భూమిని సేకరించడాన్ని వ్యతిరేకిస్తు. వారు భూమిని సేకరించే ముందు రైతుల సమ్మతి తీసుకోవాలని, 2013 భూసేకరణ చట్టాన్ని పక్కాగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## డ్యామిట్ కథ

# అడ్డం తిరిగింది

- గువ్వలకు ఎదురు దెబ్బ...!
- మోసపోయామంటున్న కార్యకర్తలు...
- పార్టీని వీడే ప్రసక్తే లేదు...
- అచ్చంపేటలో బిఆర్ఎస్ శ్రేణుల సమావేశం....



**వంగూరు, ఆగస్టు 6 ప్రభాతవార్త:** నా వెంటే అచ్చంపేట గులాబీ శ్రేణు లు ఉంటారనే ఆశతో అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు గులాబీ పార్టీకి రాజీనామా చేసి బిజెపి పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. కానీ ఇక్కడే అసలు కథ మొదలైంది. తెలంగాణ ఉద్యమంలో గువ్వల బాలరాజు అనుచరులుగా పని చేసిన నాయకులకు సైతం తాను రాజీనామా చేస్తున్నానని పార్టీ మారే ఆలోచన ఉందని కానీ చెప్పకుండా తాను ఏకపక్ష నిర్ణయం తీసుకొని రాజీనామా చేసి కార్యకర్తలతో సమావేశం నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. ఇక్కడే గువ్వలకు ఎదురు దెబ్బ తగిలింది. బుధవారం అచ్చంపేట నియోజకవర్గం కేంద్రంలోని గువ్వల నివాసంలో కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వ హించేందుకు సిద్ధమయ్యారు.తాను అనుకున్నదానికి విరుద్ధంగా అచ్చంపేట పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు సమావేశాన్ని నిర్వహించారు. గువ్వల నిర్వహించిన సమావేశానికి అనుకున్నంత స్థాయిలో రాకపోవడంతో అనుకున్నదొక్కటి... అయ్యింది ఒకటని గువ్వలకు ఈ పాటికి అర్థమయ్యే ఉంటుంది. అసెంబ్లీ ఎన్నికలలో తనను గెలిపించేందుకు ఎంతో శ్రమ తీసుకున్న కార్యకర్తలను నాయకులను నమ్మించి మోసం చేసి సమాచారం లేకుండా పార్టీకి రాజీనామా చేసి మమ్మల్ని మోసం చేశారని బిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారం ఉన్నప్పుడు తాను చెప్పిందే వేదంగా –మిగతా3లో..

## డాక్టర్లు, ప్రొఫెసర్లు హెడ్ క్వార్టర్లో ఉంటూ

# ప్రజలకు వైద్య సేవలు అందించాలి

- ప్రభుత్వ ఆసుపత్రిలో పరిశుభ్రతతో పాటు అవసరమైన మరమ్మతులు చేయించండి
- సీజనల్ వ్యాధులు ప్రబలకుండా కట్టుదిట్టమైన ముందస్తు చర్యలు తీసుకోవాలి
- వివిధ విభాగాల వైద్యులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలి.
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి...



పరిసరాలను పరిశుభ్రం చేయించాలని కమిషనర్‌ను ఆదేశిస్తున్న కలెక్టర్



ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడుతున్న కలెక్టర్

**వనపర్తి, ఆగస్టు6 ప్రభాతవార్త:**వనపర్తి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పరిసరాలు అన్ని పరిశుభ్రంగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ఆదర్శ్‌సురభి ఆదేశించారు.బుధవారం ఉదయం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్ ఆసుపత్రి చుట్టూ పక్కల పరిసరాలను పరిశీలించారు. వెంటనే పరిసరాలు శుభ్రం చేయించాలని అదేవిధంగా ఆసుపత్రి చుట్టూ అవసరమైనచోట సిసి రోడ్డు,మురుగుకాలువ మరమ్మతు పనులు చేయించాలని అందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి పెట్టాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు.ఆసుపత్రి వెనకభాగములో ఉన్నఖాళీ స్థలాన్ని వాహనాలు నిలిపేందుకు పార్కింగ్ స్థలంగా ఉపయోగించుకోవాలని సూచించారు.

**డాక్టర్లు ప్రొఫెసర్లు హెడ్ క్వార్టర్లో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలి..**

ఆసుపత్రిలో ఈ.ఎన్.టి వార్డు, ఎ.ఆర్.టి వార్డులను పరిశీలించిన కలెక్టర్ సంబంధిత విభాగంలో సర్జన్‌లు, డాక్టర్లు లేకపోవడాన్ని గమనించారు. డాక్టర్లు రోగులకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా. మల్లికార్జున్ ను ఆదేశించారు. అనంతరం సూపరింటెండెంట్ ఛాంబర్‌లో వైద్య సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రిలో రోజుకు ఎన్ని సర్జరీలు చేస్తున్నారు? ప్రసవాలు ఎన్ని?ఎంతమంది అవుట్ పేషంట్ వస్తున్నారు ఎక్కువ మందిఎలాంటి – మిగతా3లో..

# కాళేశ్వరంపై అసెంబ్లీలో చర్చ జరగాలి

- కెసిఆర్ ప్రజలకు వాస్తవాలను తెలియజెప్పాలి
- నత్తనడకన పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులు
- ప్రాజెక్టు డీపీఆర్ పై మరోమారు అధ్యయనం చేయాలి
- సిపిఐ జాతీయ కార్యదర్శి చాడ వెంకటరెడ్డి





మాట్లాడుతున్న చాడా వెంకటరెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో/ జడ్చర్ల , ఆగస్టు 6 ప్రభాతవార్త:**కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై జస్టిస్ పిసి గోష్ కమిషన్ రిపోర్ట్‌పై బయట చర్చలు చేయడం కాదు..అసెంబ్లీలో చర్చలు జరగాలని సీపీఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు.బుధవారం మహబూబ్‌గర్ జిల్లా జడ్చర్ల పట్టణంలోని గౌడ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సిపిఐ జిల్లా మహాసభల్లో చాడ వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక మీడియాతో మాట్లాడుతూ. కాళేశ్వరం పై గోష్ కమిషన్ రిపోర్ట్‌పై మంత్రివర్గం సమావేశమై చర్చించి ఈ అంశంపై అసెంబ్లీలో చర్చించాలని తీర్మాణం చేయడం జరిగిందన్నారు. అసెంబ్లీలో కాళేశ్వరం తీర్మానం చర్చల్లో అప్పటి ముఖ్యమంత్రి ప్రస్తుత ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ తప్పనిసరిగా పాల్గొని జరిగిన విషయాన్ని వాస్తవాలను ప్రజలకు తెలపాలని అన్న మంత్రివర్గం ఆమోదం లేకుండా కాళేశ్వరం నిర్మాణం జరిగిందని కాళేశ్వరం కాదు కూలేశ్వరం అయిందా అని, కాళేశ్వరం కమిషన్ కాదు కాంగ్రెస్ కమిషన్ అని బయట రకరకాల చర్చలు జరుగుతున్నాయని బయట చర్చలు కాదు, అసెంబ్లీలో చర్చలు చేస్తే ప్రజలు ఎవరు ఏంటి అనేది గుర్తిస్తారని అన్నారు. కాళేశ్వరం ముమ్మాటికి ఎత్తిపోతల పథకమే కానీ ఎక్కడ కట్టాలి ఎలా కట్టాలి నాణ్యత ప్రమాణాలు లేకుండా కట్టారని బ్యాంకులో 6070 వేల కోట్లు అప్పు చేశారని ఇప్పటికే ఈ ప్రాజెక్టు పై రూ.94వేల కోట్ల ఖర్చు చేశారని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయని అసెంబ్లీలో చర్చజరగాలని దోషులకు శిక్షపడాలని ఆయన డిమాండ్ చేశారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు డీపీఆర్‌పై మరో మారు అధ్యయనం జరగాలని ప్రాజెక్ట్ చాలా నత్త నడకన జరుగుతుందని బ్యాక్ వాటర్‌తో ఇబ్బంది అవుతుందని అప్పుడే సీపీఐ చెప్పిందని నికర జలాలను తీసుకుంటూ శ్రీశైలం బ్యాక్ వాటర్‌ను వాడుకుంటూ కృష్ణ జిల్లాలను వాడుకోవాలని అప్పుడే చెప్పామని ఇప్పటికీ కొత్త ప్రభుత్వం కూడా ఈ అంశాన్ని పరిశీలించాలన్నారు. జిల్లాలోని అన్ని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేసి జిల్లాను కరువు నివారణ చేసి సశ్యశ్యామలం చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. బీసీలకు 42 రిజర్వేషన్‌పై కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో చేస్తుంది ధర్నాకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని కేంద్ర ప్రభుత్వం కూడా ఈఅంశంపై నాన్చకుండా త్వరగా ఆమోదం తెలపాలన్నారు.సినీ కార్మికులకు జరుగుతున్న అన్యాయాన్ని ఖండిస్తున్నామని మొండిగా వ్యవహరిస్తున్న నిర్మాతల మండలిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సినీకార్మికుల సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. సినీ కార్మికులు చేస్తున్న సమ్మెకు సీపీఐ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు.

# 'కారే' కావాలి..

- పార్టీ కోసం శాయ శక్తుల కృషి చేస్తాం
- మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు నిర్ణయం పట్ల అసంతృప్తి
- ఇచ్చిన హామీలను నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం
- బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పోకల మనోహర్



సమావేశంలో మాట్లాడుతున్న పోకల మనోహర్

**అచ్చంపేట,ఆగస్టు6 ప్రభాతవార్త:**బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు,అచ్చంపేట మాజీఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ బిఆర్ఎస్ పార్టీకి ఏకపక్షంగా నిర్ణయం తీసుకొని రాజీనామా చేయడం సబబు కాదని, ఒక్కరురాజీనామా చేసినంత మాత్రాన మేము పార్టీనివీడే ప్రసక్తే లేదని అచ్చంపేట నియోజకవర్గ బిఆర్ఎస్‌నాయకులు, కార్యకర్తలు మాకు కారే కావాలంటూ ముక్తకంఠంతో నిలిచారు. పట్టణంలోని పటేల్ ఫంక్షన్‌హాల్‌లో బుధవారం మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నరసింహగౌడ్ అధ్యక్షతన రౌండ్‌టేబుల్ నిర్వహించారు.నియోజకవర్గంలోని అన్ని మండలాల పార్టీ కార్యకర్తలు అధికసంఖ్యలో హాజరయ్యారు.అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బిఆర్ఎస్ పార్టీని వదులుకోవడం దురదృష్టకరమని, తామంతా ఏకతాటిగా బిఆర్ఎస్ పార్టీ వెంటే ఉంటామని సమావేశంలో ముక్తకంఠంగా కార్యకర్తలు శపథం చేశారు. రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేసి ఏకపక్ష నిర్ణయం తీసుకోవడం పట్ల వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీగోల్కొండ రీజియన్ చైర్మన్ పోకల మనోహర్ మాట్లాడుతూ తామంతా కెసిఆర్ నిర్ణయం మేరకే తాము బిఆర్ఎస్ పార్టీలో పనిచేస్తామని,బాలరాజు పార్టీ వదిలిన తాము వదులుకోమని, ఇక నుంచి పార్టీ బలోపేతానికి కార్యకర్తల సహకారంతో ముందుకు తీసుకెళ్తామన్నారు.త్వరలోనే అచ్చంపేటలో పెద్దఎత్తున కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరుగుతుందని, పార్టీ కార్యకర్తలు ఎవరు అధైర్యపడకుండా పార్టీకోసం పనిచేయాలని నాయకులకు సూచించారు.గతంలో బిఆర్ఎస్‌ప్రభుత్వం పేదప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలుచేయడం జరిగిందని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందని, భవిష్యత్తులో ప్రభుత్వ వ్యతిరేక విధానాల పట్ల పోరాటం కొనసాగిస్తామన్నారు. ఈసమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు ఎడ్ల నరసింహగౌడ్,మాకం తిరుపతయ్య,కట్టగోపాల్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ తులసీ రాంనాయక్,కెటి తిరుపతయ్య,మాజీ ఎంపీపీలు కర్ణాకర్‌రావు,పర్వతాలు,గణేష్‌రావు,నరేందర్‌రావు,నర్సింహా రెడ్డి, ఎల్లాగౌడ్, అంజి, నియోజకవర్గంలోని అచ్చంపేట, ఉప్పునుంతల, లింగాల, బల్మూరు, వంగూరు, అమ్రాబాద్ మండలాల పార్టీ కార్యకర్తలు, అధ్యక్ష కార్యదర్శులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ర్యాలంపాడు రిజర్వాయర్ చివరి ఆయకట్టు వరకు నీరందిస్తాం

### జోగులాంబ గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి



వంతెన ఎక్కి రిజర్వాయర్ కాలువను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

**గద్వాలటౌన్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** నెట్టెంపాడు ప్రాజెక్టు కింద ఉన్న ర్యాలంపాడు రిజర్వాయర్ చివరి ఆయకట్టు వరకు నీరందిస్తామని ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. రైతులకు నీరందకపోవడం తో బుధవారం రైతులు విజ్ఞప్తి మేరకు గద్వాల నియోజకవర్గం కె.టి దొడ్డి మండలం పరిధిలోని ప్రధాన కాలువ కింద ఉన్న డి9 కింద ఇర్కిచేడు , ఇర్కిచేడు తండా, ముసలం దొడ్డి గ్రామాలలో డి9 కింద సాగునీరు అందడం లేదని రైతులు ఎమ్మెల్యే కు విజ్ఞప్తి చేయడంతో డి9 కాల్వను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే రైతులతో మాట్లాడి కాల్వకు నీరు వచ్చేలాగా కృషి చేస్తానని తెలిపారు. డి9 కాల్వ కింద 3000 ఎకరాలు పత్తి వరి మొదలగు పంటలు కాల్వ కింద సాగు చేశారు. వారి పంటలకు నీరు అందడం లేదని రైతుల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి చివరి ఆయకట్టుకు నీరు అందించేందుకు అధికారులతో – మిగతా3లో..

# మొన్న కళ్యాణలక్ష్మి కోసం.. నిన్న ఎన్ఓసి కోసం..



ఏసీబీకి చిక్కిన ఇరిగేషన్ అధికారి

- లంచావతారం ఎత్తుతున్న అధికారులు..
- ఆందోళన చెందుతున్న సామాన్యులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 6 ప్రభాతవార్త:** ధనార్జన ధ్యేయంగా అడ్డదారులు తొక్కుతూ కొందరు అధికారులు లంచవతారం ఎత్తుతున్నారు. కేవలం చిల్లర డబ్బులకు ఆశపడి లక్షల రూపాయలు, మంచి గౌరవం ఉండే ప్రభుత్వ ఉద్యోగాన్ని కోల్పోతున్నారు. వారం తిరగకముందే మహబూబ్‌గర్ జిల్లాలో ఇలాంటి ఘటనలు రెండు చోటు చేసుకోవడం గమనార్హం. లంచం తీసుకుంటూ మహబూబ్‌నగర్ ఇరిగేషన్ సబ్‌డివిజన్ 1 అధికారి ఏసిబి అధికారులకు పట్టుబడ్డాడు.150గజాల స్థలానికి సంబంధించి ఎన్‌ఓసి పొందేందుకు అనుమతి పత్రాలకోసం ఆస్థలం యజమాని ఇరిగేషన్ అధికారులను సంప్రదించాడు.అందుకుగాను ఇరిగేషన్ ఏఈ మహమ్మద్ ఫయాజ్ పనిచేయకుండా ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేశాడు.దీంతో యజమాని సంప్రదింపులు జరుపగా ఏఈ రూ.5 వేలు డిమాండ్ – మిగతా3లో..

## బ్యాంకు సేవలను వినియోగించుకోవాలి

**ఆత్మకూర్ ఆగస్టు 6, ప్రభాతవార్త:** ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అధీనంలో కొనసాగుతున్న బ్యాంకుల సేవలను ఉపయోగించుకుని సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆత్మకూరు ఏరియా మేనేజర్ రాహుల్ అన్నారు. బుధవారం రోజు మండలంలోని పిన్నంచర్ల గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజలకు పలు విషయాలను వెల్ల డించారు ప్రస్తుతం ఆరోగ్యానికి మించిన సంపద ఏదీ లేదనే విషయాన్ని గుర్తించి ప్రభుత్వ బ్యాంకులో ఆధీనంలో ఉన్నటువంటి హెల్త్ ఇన్సూరెన్స్‌ను ప్రతి ఒక్కరూ పొంది ఉండాలని అంతే కాకుండా ప్రస్తుతం సైబర్ నేరాలు పెరిగిపోతున్న నేపథ్యంలో తమకు ఏమాత్రం చిన్న అనుమానం వచ్చినప్పటికీ బ్యాంకు మేనేజర్ మరియు కార్యాలయ సిబ్బందిని సంప్రదించి అనుమానాలను నివృత్తి చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పిన్నంచర్ల గ్రామ ప్రముఖులు రాజన్న, మచ్చేందర్ మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు రాజశేఖర్ బ్యాంకు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పిన్నంచర్ల గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న బ్యాంకు మేనేజర్ రాహుల్

## హిందూ స్మశాన వాటికల్లో హైమాక్స్ లైట్లు ఏర్పాటు

**అమరచింత ఆగస్టు6, ప్రభాతవార్త:** అమరచింత మున్సిపల్ కేంద్రంలోని హిందూ స్మశాన వాటికలో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేస్తున్నామని బిజెపి అమరచింత మండల అధ్యక్షురాలు, మంగ లావణ్య, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి, వినోద్ కుమార్, బిజెపి సీనియర్ నాయకులు, క్యామ భాస్కర్, మరాఠీ అశోక్ కుమార్ తెలిపారు. బుధవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలోని హిందూ స్మశాన వాటికలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బంగ్లా లక్ష్మీకాంత రెడ్డి సొంత నిధులతో ఏర్పాటు చేయనున్న ఐమాక్స్ లైట్లు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాత్రి వేళలో స్మశాన వాటికలో అంతిమయాత్ర కార్యక్రమం లో భాగంగా దహ న సంస్కారాలు నిర్వహించేటప్పుడు ఇబ్బందులు వస్తున్నాయని స్మశాన వాటికలో ఇబ్బందులు పడ కుండా హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేస్తున్నామని వారు తెలిపారు. అలాగే ఐమాక్స్ లైట్ల ఏర్పాటుకు సహకరించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బంగ్లా లక్ష్మీకాంతారెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఐమాక్స్ లైట్లు గురువారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంతరెడ్డి ప్రారంభిస్తారని ఈ కార్యక్రమానికి బిజెపి శ్రేణులు హాజరుకావాలని వారు కోరారు. ఈ కార్యక్ర మంలో బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి, మంత్రి సుధీర్, విజయ్ యాదవ్, వేద విష్ణు, పారుపల్లి సురే ష్, క్యామ భారత్, నామాల నరేష్, వంశి తదితరులు పాల్గొన్నారు.



స్మశాన వాటికలో హైమాక్స్ లైట్ల పనులను ప్రారంభిస్తున్న బిజెపి నాయకులు

## జయశంకర్ ఆశయ సాధన కోసం పనిచేయాలి..

**ఆత్మకూర్ఆగస్టు6, ప్రభాతవార్త:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన ప్రొఫెసర్ దివంగత జయశంకర్ ఆశయ సాధన కోసం యువత ముందుకు రావాలని ఆత్మకూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా అన్నారు. బుధవారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని మార్కెట్ యార్డ్ కార్యాలయ ఆవరణలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి ఆయన వర్ధంతిని పురస్కరించుకొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జయశంకర్ తన జీవితాన్ని తెలంగాణ రాష్ట్రానికి అంకితం చేశారని అందులో భాగంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో అటు కేంద్ర ప్రభుత్వానికి ఈ రాష్ట్ర ప్రభుత్వానికి వారధిగా నిలిచి సర్వస్వాన్ని త్యాగం చేశారని ఆయన కొనియాడారు, ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఎంపీడీవో శ్రీపాదూ తాసిల్దార్ చాంద్ పాషా రెవెన్యూ మరియు ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులతో పాటుగా పలువురు అధికారులు పాల్గొన్నారు.



ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్

## పిల్లల్లో రోగనిరోధక శక్తిని పెంపొందించాలి

### జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారిణి పద్మజ

**భూత్పూర్,ఆగస్టు 6,ప్రభాతవార్త :** పిల్లల్లో రోగనిరోధక శక్తిని పెంపొందించేందుకు ఆరోగ్యాధికారులు, పాఠశాలల ఉపాధ్యాయులు కృషిచేయాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిణి పద్మజ అన్నారు.బుధవారం భూత్పూర్ పట్టణ కేంద్రంలోని పీహెచ్‌సీలో ఎంఓ మొహ్మద్ అబ్దుల్ రబ్ అధ్యక్షతన ఇమ్యునేజేషన్‌పై నిర్వహించిన ప్రత్యేక సమావేశానికి డీఐఓ పద్మజ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా పద్మజ మాట్లాడుతూ పీహెచ్‌సీ వైద్యులు,వైద్యసిబ్బంధి తమ పరిధిలోని ఆయా పాఠశాలల్లో ప్రత్యేక శిబిరం నిర్వహించి పిల్లల్లో ఇమ్యునిటీని పెంపొందించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు.పోషకవిలువలతో కూడిన ఆహారాన్ని అందించే విధంగా పిల్లల తల్లితండ్రులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారిణి ఉషారాణి,మున్సిపల్ సూపరిన్‌టెండెంట్ నర్సింహులు ఇతర అధికారులు,వైద్య సిబ్బంధి పాల్గొన్నారు.



భూత్పూర్ పీహెచ్‌సీలో ఇమ్యునైజేషన్‌పై మాట్లాడుతున్న డీఐఓ పద్మజ

## తల్లిపాలు శ్రేష్టమైనవి

**కోయిలకొండ, ఆగస్టు 6 ప్రభాతవార్త :** కోయిలకొండ మండలం ఉబ్బడి తండా గ్రామపంచాయతీలో బుధవారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గర్భిణీ స్త్రీలు, బాలింతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లు మాట్లాడుతూ పుట్టిన ప్రతి బిడ్డకు తల్లిపాలు పట్టించాలన్నారు. అమ్మ పాలు అమృతం లాంటివి అన్నారు. పుట్టిన గంటలోపు శిశువుకు తల్లిపాలు ఇవ్వాలన్నారు. శిశువు బలమైన రోగ నిరోధక శక్తి నిర్మించడంలో తల్లిపాలు ఎంతగానో సాయపడుతుందన్నారు. తల్లిపాల విశిష్టతను, ప్రాముఖ్యత గురించి అంగన్వాడి టీచర్లు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు వినోద, సోనమ్మ, తిరుపతి బాయ్, తులసి, డీలర్ విట్టల్ , రెవెన్యూ రికార్డు అసిస్టెంట్ సాయి ప్రసాద్, బాలింతలు, గర్భిణీ స్త్రీలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుల పంపిణీ

**కోయిలకొండ, ఆగస్టు 6 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కోయిలకొండలోని గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర బుధవారం ప్రభుత్వం మంజూరు చేసిన నూతన రేషన్ కార్డులను మండల రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్ నర్మదా, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వై విద్యాసాగర్ గౌడ్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్దకాలం పాటు రేషన్‌కార్డుల కోసం గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఎదురుచూసి నిరాశ చెందడం జరిగిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజల ఇబ్బందులను గుర్తించి నూతన రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. నూతన రేషన్ కార్డుల పంపిణీ ఓ చారిత్రక నిర్ణయం అన్నారు. లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేయడంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రోజా జగన్ గౌడ్, నాయకులు ఎం రామస్వామి, బండి నాగరాజు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు విక్రం తేజ్ గౌడ్, గౌస్, డీలర్లు ఆనంద్ కుమార్ గౌడ్, ఎం రామకృష్ణ, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.



రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న దృశ్యం

# జయశంకర్ ఆశయసాధనకు కృషి చేయాలి

### తెలంగాణ సాధనకు అంకితమైన మహానుభావులు

### జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, శాసనమండలి సభ్యులు కుచుకుళ్ళ దామోదర్ రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 6 ప్రభాతవార్త:** తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయ సాధనకు కృషి చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయ శంకర్ జయంతి సందర్భంగా జయంతి వేడుకలకు శాసనమండలి సభ్యులు కుచుకుళ్ళ దామోదర్‌రెడ్డిలతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ముఖ్య అతిథిగా హాజరై జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు కుచుకుళ్ళ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధననే శ్వాసగా, ఆశయంగా భావించి జీవితాంతం ఆ దిశగా నిరంతరంగా పోరాడిన మహానుభావుడు ప్రొఫెసర్ జయశంకర్, స్వాప్నికుడిగా ఉద్యమ భావజాల వ్యాప్తి కోసం తన జీవితాన్ని అర్పించిన ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ జన హృదయాల్లో నిలిచిపోతారని కుచుకుళ్ళ దామోదర్ రెడ్డి కొనియాడారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ తెలంగాణ తొలి ఉద్యమంలో రాష్ట్ర సాధన అనే భావన ప్రజల మనసులలో నిలిచిపోయేలా చేయడంలో ఆయన పాత్ర అమోఘమని, మేధావులు, విద్యావంతులు, యువత, ప్రజలతో అనేక సభలు, సమావేశాలు నిర్వహిస్తూ ఉద్యమ జ్వాలను ప్రగతిపథంలో నిలిపారు. ఆయన చూపించిన దిశ, నిబద్ధత, ఆత్మీయత మలి ఉద్యమానికి ప్రేరణగా నిలిచి, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు బలమైన మౌలిక శిల్పిగా నిలిచింది. తెలంగాణ ప్రజల గుండెల్లో ఆయన చిరకాలం చెరగని గుర్తుగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.అమరేందర్, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఖాజా నాజిమ్ అలీ అప్సర్, అన్ని శాఖల జిల్లా అధికారులు, వివిధ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే ఉద్దేశం లేకనే రేవంత్ రెడ్డి ఢిల్లీలో ధర్నాలు

**ఖిల్లా గణపురం ఆగస్టు 6, ప్రభాతవార్త:** బీసీలకు అధికార కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే ఉద్దేశం లేకనే ఢిల్లీలో ధర్నాలు చేస్తున్నాడని జిల్లా ఓబీసీ అధ్యక్షులు బెన్నూరి ఆశన్న అన్నాడు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అంటూ 10 శాతం మైనార్టీలకు కేటాయిస్తున్నారని దాంట్లో మిగిలింది బీసీలకు 32 శాతమే అని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం మైనార్టీలకు కేటాయించిన పది శాతం రిజర్వేషన్ తీసివేస్తే మద్దతిస్తామని చెప్తున్నారని దానిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు కాంగ్రెస్ పార్టీ తన మంత్రివర్గంలో కేవలం బీసీలకు ఇద్దరికి మాత్రమే అవకాశం కల్పించిందని కనీసం నామినేట్ పోస్టుల్లో కూడా బీసీలకు తగిన అవకాశాలు కల్పించడం లేదని ముందు వాళ్ళ పార్టీలో చేతి వృత్తుల వారు కుమ్మరి కమ్మరి మంగలి చాకలి తదితర కులాల వారికి నామినేటెడ్ పోస్టుల్లో అవకాశం కల్పించి మాట్లాడాలన్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అని బీసీలను మభ్యపెడుతున్నాడని రాష్ట్రవ్యాప్తంగా బీసీ లందరికీ ఈ విషయం తెలుసని తమ కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఏదో చేస్తుందని హంగామా చేస్తున్నారని విమర్శించారు బీసీలకు చెందాల్సిన రిజర్వేషన్లను ఇతరులకు కేటాయించడం పట్ల తప్పు పడుతున్నామని. ముందు కాంగ్రెస్ పార్టీలో బీసీలకు తమ మంత్రివర్గంతో పాటు నామినేట్ పోస్టుల్లో జనాభా ప్రాతిపదికన బీసీలకు రావలసిన పదవులు కేటాయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్ యువమోర్చా మండల అధ్యక్షులు గోపి బిజెపి నాయకులు చక్రవర్తి కేశన్న పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఓబీసీ జిల్లా అధ్యక్షులు

## కేంద్ర ప్రభుత్వ నిధులతో రాష్ట్ర ప్రభుత్వ పెత్తనం

**ఆత్మకూర్ ఆగస్టు 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొనసాగుతున్న పలు సంక్షేమ పథకాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కేవలం రాష్ట్ర ప్రభుత్వ నిధులతోనే నిర్వహిస్తున్నట్లుగా ప్రచారం చేసుకోవడం ఎంతవరకు సమంజసం అని మక్తల్ నియోజకవర్గం బిజెపి కోకన్వీనర్ రేచింతల శ్రీనివాస్ ఆత్మకూరు మండలం బిజెపి అధ్యక్షులు అశోక్ భూపాల్ యాదవ్ తదితరులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బుధవారం రోజు ఆత్మకూరు మండలంలోని కత్తెపల్లి గ్రామంలో ఇంటింటికి మరియు గడపగడపకు బిజెపి అనే నినాదంతో కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు అవుతున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు విశేషంగా అవగాహన కల్పిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు సమకూరుస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం తమ సొత్తుగా భావించి ప్రచారం చేసుకోవడం సమంజసం కాదన్నారు. ఈ విషయంపై గ్రామ గ్రామాన బిజెపి నాయకులు కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం నిర్వహించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్కు గుణపాఠం చెప్పడమే కాకుండా బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మనోహర్ గౌడ్, నరేందర్ గౌడ్, బోరెల్లి రాము, రవీందర్ రెడ్డి తదితరులతో పాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



కత్తెపల్లి గ్రామంలో గడప గడపకు బిజెపి కార్యక్రమంలో ప్రచారం నిర్వహిస్తున్న బిజెపి నాయకులు

## లబ్ధిదారులకు ఉచితంగా ఇసుక సరఫరా చేయాలి

### తహసీల్దార్ కార్యాలయం ముందు డివైఎఫ్ఐ ధర్నా

**అమరచింత ఆగస్టు6,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని డిమాండ్‌చేస్తూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు.ఈసందర్భంగా డివైఎఫ్ఐ వనపర్తిజిల్లా అధ్యక్షులు, టి.రాఘవేంద్ర మాట్లాడుతూ,అమరచింత మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇసుకలేకపోవడం వల్ల ఇండ్లనిర్మాణం చేయడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం ఉచితంగా ఇసుక సరఫరాచేస్తామని హామీ ఇచ్చిన ఇప్పటివరకు అమలు చేయడం లేదని అన్నారు.అలాగే మండలంలో కొందరు వ్యక్తులు అక్రమ ఇసుక దందా నిర్వహిస్తున్న అధికారులు చర్యలుతీసుకోకపోవడం శోచనీయమన్నారు. ఉచిత ఇసుక కోసం లబ్ధిదారులు 17 చాలా కట్టిన ఇప్పటివరకు అధికారులు ఇసుక సారపాల చేయడం లేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా అధికారులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు తక్షణమే ఉచిత ఇసుక సరఫరా చేయాలని లేనిచో ప్రభుత్వ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా డివైఎఫ్ఐ నాయకులు చంటి, కర్ణాకర్, సాగర్, రాము, పండు, ఖదీర్, శ్రీను, రుక్మద్దీన్ తదితరులు పాల్గొన్నారు.




అమరచింత మండల తహసీల్దార్ కార్యాలయం ముందు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా

## హామీల అమలులో కాంగ్రెస్ విఫలం...

### - తహశీల్దార్ ఇబ్రాహీంకు బిజెపి పార్టీ తరపున వినతి.... - బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు ఆచారి

**కల్వకుర్తి, ఆగస్టు 6 ప్రభాతవార్త:** అధికార దాహంతో గద్దెనెక్కేందుకు అసెంబ్లీ ఎన్నికల ముందు అమలు కానీ 6 హామీలను గుప్పించి తెలంగాణ రాష్ట్ర ప్రజలను నమ్మించి ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు పర్చడంలో పూర్తిగా విఫలమైందని బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు ఆచారి ఎద్దేవా చేశారు. ఇచ్చిన హామీలను అమలు పరిచి రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం పనిచేయాలని ఆయన కాంగ్రెస్ పార్టీకి హితవు పలికారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలోని పాలమూరు చౌరస్తా నుంచి పెద్ద ఎత్తున బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజలతో ర్యాలీగా శివాజీచౌక్‌లో ఏర్పాటు చేసిన సభలో బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు ఆచారి మాట్లాడుతూ అబద్ధపు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గద్దెనెక్కారని, అధికారంలోకి వచ్చి 2 సంవత్సరాలు గడుస్తున్న ఇచ్చిన హామీలు రైతులకు రైతు బంధు రూ.15 వేలు, వృద్దులకు రూ.4 వేల పెన్షన్, వికలాంగులకు రూ.6వేల పెన్షన్, యువతకు నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ వివాహానికి తులం బంగారం ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయని, మాట తప్పిన కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక ఎన్నికల్లో తగిన విధంగా బుద్ధి చెప్పాలని పేర్కొన్నారు. ఈనెల 15 తేదీ లోపు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ఈ నెల 30 చలో కొండారెడ్డిపల్లికి వృద్ధులు, వికలాంగులు, వితంతువులతో నియోజకవర్గం ముఖ ద్వారం కడ్తల్ నుంచి ముఖ్యమంత్రి సొంత గ్రామం కొండారెడ్డిపల్లికి ర్యాలీ నిర్వహిస్తామని పేర్కొన్నారు. అనంతరం ర్యాలీగా తరలి వెళ్ళి తహశీల్దార్ ఇబ్రాహీంకు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రామచంద్రారెడ్డి, హరిప్రసాద్, దుర్గా ప్రసాద్, రాఘవేందర్ గౌడ్, రాంభూపాల్ రెడ్డి, శేఖర్ రెడ్డి, నరసింహ, బాబిదేవ్, శ్యామ్, గంగాధర్ చారి, వివేకానంద, నరేష్ గౌడ్, సురేందర్ గౌడ్, పట్టణ, మండలంలోని వివిధ గ్రామాలకు బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు, అర్హత ఉన్న పథకాలు అందని ప్రజలు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

## రోడ్డు వేశారు.. క్యూరింగ్ మరిచారు..

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 6 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని రామకృష్ణ థియేటర్ ప్రాంతంలో గత నాలుగు రోజుల క్రితం సీసీ రోడ్డు వేశారు. అయితే నీళ్లు పట్టడం మాత్రం విస్మరించారు. ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి కోట్లాది రూపాయలను సిసి రోడ్ల కోసం మంజూరు చేయించారు. కానీ స్థానికంగా మున్సిపాలిటీ అధికారుల పర్యవేక్షణ లోపంతో కొన్నిచోట్ల వేసిన సీసీ రోడ్లలో నీటి క్యూరింగ్‌ను చేపట్టడం లేదు. దీనివల్ల లక్షల రూపాయలతో వేసిన సీసీ రోడ్లు దెబ్బతింటున్నాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ కమిషనర్ స్పందించి సిసి రోడ్ల పనులను పర్యవేక్షించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.



సీసీ రోడ్డుపై క్యూరింగ్ లేని దృశ్యం

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**వంగూరు, ఆగస్టు 6 ప్రభాతవార్త:** వంగూరు మండల కేంద్రానికి చెందిన పిట్టల అంజయ్య (60) కొద్దీ కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు, వంగూరు మాజీ సర్పంచ్ వేనేపల్లి గణేష్ రావు, మాజీ సర్పంచ్ అక్కి లావణ్య ఎల్లాగౌడ్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ, వారి కుటుంబానికి రూ.5వేల ఆర్థికసహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాదమోని బాలస్వామిగౌడ్,దామోదర్,అక్కి గెల్వయ్య,భాషమొని కృష్ణ,మురళీ,మధుగౌడ్, అక్కి మురళీ, రమేష్, శివకుమార్,పూల్కరం రాములు,నారమోని అశోక్ పాల్గొన్నారు.

## స్వయంభు శ్రీకృష్ణ స్వామి జాతరకు ముస్తాబ్ అవుతున్న దేవాలయము

**మల్దకల్ ఆగస్టు 6, ప్రభాతవార్త:** మల్దకల్ మండ్నల సద్దలోని పల్లి గ్రామంలో స్వయంభు శ్రీకృష్ణ స్వామి దేవస్థానం ప్రతి సంవత్సరం స్వామివారి జాతర ఆగస్టు మాసంలో జరుగుతుంది. అలాగే ఈ జాతరకు సుదూర ప్రాంతాల నుంచి ప్రతి సంవత్సరం మొక్కుబడి ఉన్న భక్తులు ఈ జాతరకు పెద్ద ఎత్తున వచ్చి స్వామివారికి కొబ్బరి టెంకాయలు మరియు పూలు అలాగే వారి యొక్క మొక్కులు చెల్లించు కుంటారు. మరియు స్వామివారి దేవాలయం రంగురంగులతో ముందుగానే ముస్తాబ్ చేశారు.

## ఇందిరమ్మ ఇండ్లను తనిఖీ చేసిన హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు

**పెబ్బేరు,ఆగస్టు 6 ప్రభాతవార్త :** పెబ్బేరు మండలం తోమాలపల్లి గ్రామ ఇందిరమ్మ ఇండ్లను తనిఖీ చేసిన హౌసింగ్ ఏఈ శ్రీని వాసులు లబ్దిదారులను ఇళ్లను పరిశీలించి ఇండ్ల కొలతల గురిం చి వాటిని త్వరగా బేస్మెంట్ లెవెల్ త్వరగా పూర్తిచేసుకొని తెలం గాణ ప్రభుత్వం ఇచ్చే మెదటి విడత పైసలను జమ చేసుకొని ఇంటిని త్వరగా పూర్తిచేసుకొవాలని లబ్దిదారులకు తెలపడం జరి గింది. ఈ కార్యక్రమంలో తోమలపల్లి మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ



విద్యార్థులకు బ్యాగులు, నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

**చిన్న చింతకుంట, ఆగస్టు 6 ప్రభాతవార్త :** మండలంలోని లాల్ కోట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆశాజ్యోతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి మురళి కృష్ణ చేతుల మీదుగా ఉచిత బ్యాగులు, నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు ఆశాజ్యోతి స్వచ్ఛంద సంస్థ బ్యాగులు నోటి పుస్తకాలు అందించడం ఎంతో అభినందనీయమని విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకున్నప్పుడే దాతల సహకారం సంతృప్తి ఇస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పి.కుమారస్వామి, పి ఆర్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి, ఎపిసి చైర్మన్ మాధవి, పాఠశాల ఉపాధ్యాయ బృందం సూర్య కళ, పద్మ, లక్ష్మి , గ్రామ పెద్దలు వెంకట రాములు గౌడ్, వెంకటేష్, సిఆర్‌పి విజయసింహ పాల్గొన్నారు.

## కల్వకుర్తి ఆర్డీఓగా బాధ్యతలు స్వీకరించిన ఎం.పి జనార్దన్ రెడ్డి



నూతన ఆర్డీఓకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న తహసీల్దార్లు

**కల్వకుర్తి,ఆగస్టు6 ప్రభాతవార్త:** కల్వకుర్తి నూతన ఆర్డీఓగా బుధవారం ఎంపి జనార్దన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు రెవెన్యూ డివిజన్ పరిధిలోని తహశీల్దార్లు, ఆర్డీఓ కార్యాలయం సిబ్బంది శాలువా కప్పి పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. గతంలో ఇక్కడ పనిచేసిన శ్రీనివాస్‌నాయక్ పదోన్నతిపై అధనపు కలెక్టర్‌గా నారాయణపేట జిల్లాకు వెళ్లగా, ఆయన స్థానంలో కల్వకుర్తి ఆర్డీవోగా ఎం పి జనార్దన్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రెవెన్యూ డివిజన్ పరిధిలో ప్రజలకు రెవెన్యూ పరమైన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని, దానికి నియోజకవర్గ ప్రజలు సహకరించాలని కోరారు.

## వృత్తి విద్యా కళాశాల భవన మరమ్మతులకు నిధులు

మొదటి పేజీ తరువాయి భాగం..

సూచించారు. మరుగుదొడ్లు నిర్మించుకోవడంతో పాటు పరిసరాలకు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థుల నమోదును అడిగి తెలుసున్నారు. మొదటి సంవత్సరం 544 విద్యార్థులు ఉండగా ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 350 మంది చదువుకుంటున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ వినోద్ కుమార్ రెడ్డి, లెక్చరర్లు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## డాక్టర్లు, ప్రొఫెసర్లు హెడ్ క్వార్టర్లో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలి

మొదటి పేజీ తరువాయి భాగం..

జబ్బులతో వస్తున్నారు? ఎన్ని రక్త పరీక్షలు నిర్వహిస్తున్నారు అనే వివరాలు అడగటమే కాకుండా అందుకు సంబంధించిన రికార్డులు పరిశీలించారు. జ్వరం, వళ్ళు నొప్పులు వంటి వ్యాధి లక్షణాలతో వచ్చే రోగులకు తప్పనిసరిగా రక్త పరీక్షలు చేయాలని, ముఖ్యంగా డెంగ్యూ పరీక్షలు తప్పకుండా చేయాలని సూచించారు. జిల్లాలో డెంగ్యూ వంటి ప్రాణాంతకవ్యాధి రాకుండా కట్టుదిట్టమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 30 సంవత్సరాలు వయస్సు పై బడినవారు ఆసు పత్రికి వస్తె ఖచ్చితంగా బి.పి. మధుమేహం పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. చాలా మందికి బి.పి, షుగర్ వంటి వ్యాధులు ఉన్నా త్వరగా పసిగట్టలేరని, వ్యాధి ఎక్కువ అయినప్పుడు చాలా నష్టపోతారని అన్నారు. అందువల్ల ఆసుపత్రికి వచ్చే రోగులకు వారు అడగకపోయినా ముందుగానే వైద్య పరీక్షలు చేసి నిర్ధారించాలని ఆదేశించారు. కంటికి సంబంధించిన కేటరాక్ట్ సర్జరీలు అవసరమైన వారందరికీ చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని, కంటి వెలుగు ద్వారా కేటరాక్ట్ సమస్యలు గుర్తించిన వారిని గుర్తించి అవగాహన కల్పించి ఉచితంగా సర్జరీ చేయాలని ఆదేశించారు. మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా.మల్లికార్జున్, జిల్లా వైద్యఅధికారి డా॥శ్రీనివాసులు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.రంగారావు, ప్రోగ్రాం ఆఫీసర్లు డా.సాయినాథ్ రెడ్డి, డా.రామచంద్రరావు, డా.పరిమళ, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు తదితరులు కలెక్టర్ వెంటఉన్నారు.

## ర్యాలంపాడు రిజర్వాయర్ చివరి ఆయకట్టు వరకు నీరందిస్తాం

మొదటి పేజీ తరువాయి భాగం..

మాట్లాడి విడుదల చేస్తామని ఆయన తెలిపారు. ప్రతి ఒక్క రైతును ఆదుకుంటారని రైతులకు నీళ్ల అందించడానికి ప్రభుత్వ దృష్ఠితి తీసుకెళ్లి ప్రతి ఒక్క రైతులకు కి చివరి ఆయకట్టు వరకు నీళ్ల అందించే విధంగా నా వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్‌కురువ హనుమంతు, జెడ్పిటిసి రాజశేఖర్, నాయకులు రాజేష్, చంద్రశేఖర్, రైతులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మొన్న కళ్యాణలక్ష్మి కోసం.. నిన్న ఎన్ఓసి కోసం..

మొదటి పేజీ తరువాయి భాగం..

చేయగా, చివరకు రూ.3 వేలు ఇచ్చేందుకు అంగీకరించాడు. ఆ తర్వాత ఆ స్థలం యజమాని ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. పథకం ప్రకారమే ఏసీబీ అధికారి సీహెచ్ బాలకృష్ణ వారి బృందం ఇంటి యజమానికి తగిన సలహాలు సూచనలు చేసి ఒప్పందం చేసుకున్నట్లు రూ.3000 ఇచ్చి పంపారు. వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక బేకరీ లో ఇంటి స్థల యజమాని నుండి ఏఈ మూడు వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఇదిలా ఉండగా వారంరోజులకిందట భూత్పూర్ తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ కళ్యాణలక్ష్మి దరఖాస్తు ఆమోదం కోసం 5000డిమాండ్ చేసి ఏసీబీకి చిక్కిన ఘటన మరువకముందే.. ఇప్పుడు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఏఈ ఏసీబీ అధికారులకు చిక్కారు. కొందరు అధికారులు అవినీతికి పాల్పడడం వల్ల ప్రభుత్వ వ్యవస్థకే మచ్చ తెస్తుందని అధికారులు ప్రజలు చర్చించుకుంటున్నారు.

## డ్యామిట్ కథ అడ్డం తిరిగింది

మొదటి పేజీ తరువాయి భాగం..

భావించి నాకు ఎవరు ఎదురు మాట్లాడవద్దని పెట్టిన ఆంక్షలు నేడు గువ్వల తీసుకున్న నిర్ణయానికి కార్యకర్తలు కలిసి రాకపోవడం చెంపపెట్టు నిదర్శనమని చెప్పుకోవచ్చు. బుధవారం నిర్వహించిన బిఆర్ఎస్ నాయకుల సమావేశంలో పలువురు మాట్లాడుతూ అచ్చంపేటకు పట్టిన వలసవాదుల శని పోయ్యిందని ఇప్పటి నుంచి బిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు స్వేచ్ఛగా తమ పార్టీ కార్యక్రమాలు చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పుకుంటున్నారు. గువ్వల రాజీనామా చేయడంతో గువ్వల కబంధహస్తాలలో ఉన్న అచ్చంపేట బిఆర్ఎస్ పార్టీ నాయకులకు విముక్తి కలిగిందని బాహాటంగానే విమర్శిస్తున్నారు ఆ పార్టీ నాయకులు. గువ్వల రాజీనామా విషయం తెలవగానే కొంత మంది నాయకులు దావతులు చేసుకున్న సందర్భాలు నెలకొన్నాయి. తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం ఉద్భవించిన పార్టీని తమ స్వార్థాల కోసం ఎవరు వీడిన మేము పార్టీ బలోపేతానికి శాయశక్తుల కృషి చేస్తూ పార్టీలోనే కొనసాగుతూ రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకునేందుకు సిద్ధంగాఉన్నామని బిఆర్ఎస్ నాయకులు చెప్పుకుంటున్నారు. ఏది ఏమైనా వలస వాదుల నుండి అచ్చంపేటకు విముక్తి లభించిందని, అచ్చంపేట నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ తన ఉనికి కాపాడుకుంటుందని, ఒక్కరు రాజీనామా చేసినంత మాత్రాన పార్టీకి జరిగే నష్టం ఏమీ లేదని సామాన్య కార్యకర్తలు సైతం చర్చించుకుంటున్నారు. బిజెపిలో చేరనున్న గువ్వలకు తన క్యాడర్ మద్దతు తెలుపకపోవడంతో అయోమయంలో పడ్డారని చెప్పుకోవచ్చు. నేను ఏ నిర్ణయం తీసుకున్నా నా కార్యకర్తలు నా వెంటే ఉంటారనుకున్న గువ్వలకు అచ్చంపేట బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మంచి గుణపాఠమే నేర్పించారని చెప్పుకోవచ్చు.

## అర్హులైన వారికి రేషన్ కార్డులు అందజేత

**ఉప్పునుంతల, ఆగస్టు 6 ప్రభాతవార్త:** మండలంలోని దేవదారి కుంట తండాలో బుధవారం రేషన్ కార్డులను పంపిణీ చేశారు. కొత్తగా మంజూరైన 60 రేషన్ కార్డులు లబ్ధిదారులకు ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు లబ్ధిదారులకు పార్టీ శ్రేణులు అందజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు, పేద కుటుంబాలకు రేషన్ కార్డులు, ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, మహాలక్ష్మి పథక ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచితకరెంటు, రైతు రుణమాఫీ, సబ్సిడీపై వంట గ్యాస్ అందజేత తదితర సంక్షేమ పథకాలు సీఎం రేవంత్ రెడ్డి హయంలోనే అందజేయడం జరిగిందని గిరిజననాయకులు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చందర్ లాల్, అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రత్లావత్ కృష్ణ, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు రాందాస్, గ్రామ యూత్ అధ్యక్షుడు మత్రు, రేషన్ డీలర్ శంకర్ నాయక్, సీనియర్ నాయకులు రతన్‌సింగ్, బలరాం, జైపాల్, బాలు, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గోవింద్ సింగ్, మధు, అఖిల్, రవీందర్, లక్ష్మణ్, రవి, రమేష్, గ్రామస్తులు నీర్య, పాండ్య, బాల్యా తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ వర్కర్లకు న్యాయం చేయండి

**మక్తల్ టౌన్ ఆగస్టు 6 ప్రభాతవార్త:** మిషన్ భగీరథ కార్మికుల కు నారాయణ పేట్ జిల్లా మక్తల్ సిగ్మెంట్ సత్యసాయి వర్కర్స్ కాంట్రాక్టర్ 18 నెలలుగా పీఫ్ కట్టలేదు వెంటనే కట్టించాలని మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే ఇవ్వాలని కోరుతూ టియుసిఐ ఆధ్వర్యంలో ఉమ్మడిమహబూబ్‌నగర్ సూపరిండెంట్ ఆఫ్ఇంజనీర్ ఎస్ఈ భగీరథకి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కె. సూర్యం, నారాయణ పేట్ జిల్లా ఉపాధ్యక్షులు ఏ జి బుట్టో, మిషన్ భగీరథ వర్కర్స్ యూనియన్ నాయకులు అనుబంధం ఆంజనేయులు, నర్సింహా రెడ్డి, మహేష్, రాజప్ప తదితరులు పాల్గొన్నారు.

## నేతన్నలను ప్రభుత్వం ఆదుకోవాలి

**అమరచింత, ఆగస్టు 6, ప్రభాతవార్త;** చేనేత మొగ్గలపై ఆధారపడి జీవిస్తున్న చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని బీజేవైఎం రాష్ట్రకార్యదర్శి మంత్రి సుధీర్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం అమరచింత పట్టణానికి చెందిన పద్మశాలి చేనేత కార్మికులు దేవరకొండ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేనేత అవార్డు ప్రకటించిన సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి, మంత్రి సుధీర్ కుమార్ చేనేత నేతన్న దేవరకొండ లచ్చన్నను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా చేనేత పై ఆధారపడి జీవిస్తున్న ఆయనను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి అవార్డు ప్రకటించడం అభినందనీయమని ఆయన అన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికుల రుణమాఫీ చేసి వెంటనే చేనేత కార్మికులకు కొత్త రుణాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేనేత కార్మికుల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాల అమలు చేశారని ఆయన గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వంఅమలు చేస్తున్న సంక్షేమపథకాలను చేనేత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏబీపీ నాయకులు, సాయి, దేవరకొండ మోహన్, పాండు, నాని, ఉదయ్‌గౌడు తదితరులు ఉన్నారు.

## భూనిర్వాసితుల ఉద్యమానికి సమాజమంతా మద్దతు ఇవ్వాలి

### భూ నిర్వాసితుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ధర్మరాజుగౌడ్

**నారాయణపేట టౌన్, ఆగస్టు6 ప్రభాతవార్త:** భూ నిర్వాసితుల న్యాయమైన ఉద్యమానికి సమాజ మంతా మద్దత్తు పలకాలని నిర్వాసితుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ధర్మరాజు గౌడ్ అన్నారు. నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న భూ నిర్వాసితులు న్యాయమైన పరిహారం కోసం జిల్లాకేంద్రంలో మున్సిపల్ పార్కు దగ్గర చేపట్టిన రిలే దీక్షలు బుధవారం తో 23 రోజుకు తెరుకుంది. ఆయన మాట్లాడుతూ భూ నిర్వాసితులు చేస్తున్న రిలే దీక్షకు ప్రభుత్వం స్పందించకపోవడందారుణం అన్నారు. రైతులకు న్యాయం జరిగే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో భూనిర్వశితుల సంఘం గౌరవ అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి, అధ్యక్షులు మశ్చందర్, సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్‌రామ్‌తో బాటు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తకు మాజీ మంత్రి లక్ష్మారెడ్డి పరామర్శ

**జడ్చర్ల, ఆగస్టు 6 ప్రభాతవార్త:** రాజాపూర్ మండలం చెన్నవెల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త గువ్వల నర్సింహులు రోడ్డు ప్రమాదంలో గాయపడి నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి స్వయంగా దవాఖానకు వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ లకు సూచించారు. త్వరగా కోలుకుంటావని మనోధైర్యం చెప్పారు. ఆయన వెంట జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ కళాశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**నవాబుపేట, ఆగస్టు6 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎనుమనుగండ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి పరిశీలించారు. యెన్మన్ గండ్ల గ్రామంలో అంగన్‌వాడి కేంద్రాన్ని, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలను తనిఖీ చేశారు. ముందుగా గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రం ను తనిఖీ చేశారు. అంగన్‌వాడి కేంద్రంలో ఎంత మంది పిల్లలు ఉన్నారు. ఎంత మంది వచ్చారు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. 29మంది పిల్లలకు గాను 19మంది పిల్లలు హాజరు అయ్యారని సి.డి.పి.ఓ వివరించారు. ఆహారం మెనూ అంగన్‌వాడీ కేంద్రంలో తనిఖీ చేశారు, కేంద్రంలో ముందుగా పిల్లల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంగన్ వాడిలో ఫ్యాన్ కు రెగ్యులేటర్, టాయిలెట్ రిపేర్ చేసి రన్నింగ్ వాటర్ సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. పాఠశాల ప్రాంగనాన్ని పరిసరాలను పరిశీలించారు. స్కూల్ ఆవరణలో చెత్త నెలకొనడంతో ఎంపిడిఓ పంచాయతీ సెక్రెటరీ, ప్రధానోపా ధ్యాయుడిపై ఆగ్రహంవ్యక్తం చేశారు. పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు పాఠశాలలో, లైబ్రరీని పరిశీలించారు. లైబ్రరీలో స్విచ్ బోర్డ్‌లు ఏర్పాటు చేయాలని అన్నారు. ఇంటర్ మీడియట్ రెండవ సంవత్సరం విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. చదువుతోపాటు



విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి

ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. జూనియర్ కళాశాలలో టాయిలెట్‌లు సరిపడా ఉన్నాయాఅని వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థినులకు తప్ప విద్యార్థులకు, లెక్చరర్లకు టాయిలెట్‌లు లేవని చెప్పడంతో కలెక్టర్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు కళాశాలలో కావలసిన సదుపాయాలు, ఫ్యాన్‌లు, లైట్ విద్యుత్, టాయిలెట్ నిర్మాణంకు కంప్యూటర్‌లకు డెస్క్ టేబుల్స్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి తోపాటు ఎంపిడిఓ జయరాం నాయక్, ఎంపిఓనసీర్ అహ్మద్, డిప్యూటీ తహసిల్దార్ సువర్ణ, అర్.ఐ.గాయత్రి, ఏపిఓజ్యోతి కళాశాల ప్రిన్సిపల్ మంజుల అంగన్‌వాడి టీచర్లు గ్రామపంచాయతీ సెక్రటరీ తదితరులు ఉన్నారు.

## ఆదివాసీ దినోత్సవానికి భారీ ఏర్పాట్లు

### ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని అత్యంత ఘనంగా సాంప్రదాయ బద్ధంగా నిర్వహించాలి : నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 6 ప్రభాతవార్త:** గిరిజనుల ఆచారాలు, సంప్రదాయాలు, జీవన విధానాన్ని ప్రతిబింబించేలా, ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్‌బాదావత్ సంతోష్ అధికారులును ఆదేశించారు. బుధవారం సాయంత్రం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో ఇంచార్జ్ పిఓ ఐటీడీఏ రోహిత్ గోపిడి, పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు సంబంధిత అధికారులు, చెంచు నాయకులతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఉత్సవాన్ని నిర్వహించాలని, గిరిజన ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అచ్చంపేట పట్టణ కేంద్రంలో నిర్వహించే ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని అధిక సంఖ్యలో చెంచులు ప్రజలు, ఉద్యోగులు సుమారు 1000 మందితో జరిగేఈ సభకు ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు హాజరుకానున్నారు. ఆదివాసీ దినోత్సవాన్ని భాగంగా ఆదివాసీ ప్రజల భాగస్వామ్యం పెంచేలా చర్యలు తీసుకోవాలని ఆయా సంఘాలకు సూచించారు. ఇందులో ఆదివాసి ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులను సన్మానించనున్నారు. అదే విధంగా, ఆదివాసీ సంఘాల సమన్వయంతో ర్యాలీ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. గిరిజన ఆదివాసి చెంచుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, జిల్లా యంత్రాంగం తరపున చెంచుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. చెంచు పెంటలవారీగా సమస్యలను కలెక్టర్ దృష్టికి చెంచు నాయకులు తీసుకొచ్చారు. చెంచుగూడెంలో ఉన్న చెంచుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అందుకు జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, ఆదివాసి గిరిజన చెంచు సంఘాల నాయకులు గురువయ్య, శ్రీనివాసులు, పెద్దిరాజు, నాగరాజు, పద్మ, రాములు, వెంకటస్వామి, లింగస్వామి, హనుమయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.




సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ బాదావత్ సంతోష్

## జిల్లాలో తగినంత ఎరువు నిల్వలు ఉన్నాయి

### కృత్రిమ కొరతలు సృష్టిస్తే కఠిన చర్యలు : వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి, ఆగస్టు 6 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లాలో ఖరీఫ్ పంటకు అవసరమైన ఎరువు నిల్వలు ఉన్నాయనీ ఎవరైనా ఉద్దేశ్య పూర్వకంగా కృత్రిమ కొరతలు సృష్టిస్తే బాధ్యుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. బుధవారం వనపర్తి మున్సిపాలిటీలోని కిసాన్ మిత్రఫర్టిలైజర్ షాపును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణాల బయట రాసిపెట్టిన ఎరువు నిలువలను, షాపు, గోదాములో ఉన్న నిలువలను పరిశీలించారు. యూరియా నిల్వలు, డి.ఎ.పి నిలువలు ఆన్లైన్‌లో నిక్షిప్తం ఉన్ననిల్వలతో సరిపోల్చి చూసారు. ప్రతి ఎరువుల దుకాణం షాపు ముందు ఎరువుల నిల్వ, ధరల సూచిక బోర్డు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి ఆంజనేయులు గౌడ్‌ను సూచించారు. జిల్లాలో రైతులకు సరిపడా యూరియా, ఇతర ఎరువులు ఉన్నాయని, ఎవరైనా డీలర్లు కృత్రిమ కొరతలు సృష్టిస్తే చర్యలు ఉంటాయని చెప్పారు. మండల వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీలు చేయాలని, ధరలను పర్యవేక్షించాలని కలెక్టర్ వ్యవసాయధికారికిసూచించారు. అన్ని ఎరువుల దుకాణాల బయట నిలువ, ధరల సూచికబోర్డు ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డిఎపి, యూరియా, జిప్సం, ఫాస్పరస్ వంటి ఎరువుల వివరాలు సూచిక బోర్డుపై ఉండాలని చెప్పారు.




కిసాన్ మిత్ర ఫర్టిలైజర్ షాపును తనిఖీ చేస్తున్న కలెక్టర్

## బీసీ బిల్లును బిజెపి అడ్డుకుంటుంది

### ■ దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి

**దేవరకద్ర, ఆగస్టు6 ప్రభాతవార్త:** ముస్లింలను సాకుగా చూపి, బీసీ బిల్లును బిజెపి అడ్డుకుంటుందని దేవరకద్ర ఎమ్మెల్యే జీ. మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం ఢిల్లీలో తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన బీసీ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని, కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి, అందుకు ఢిల్లీలో తెలంగాణ ప్రజాప్రతినిధులతో కలిసి ధర్నా చేస్తున్న దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్‌రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42 రిజర్వేషన్ ప్రక్రియ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ క్యాబినెట్, అసెంబ్లీలో బీసీబిల్లు పెట్టి ఆమోదించడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులగనన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని భావిస్తున్న తరుణంలో బిల్లు కేంద్ర ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టడం జరిగిందన్నారు. అయినాగాని తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం బిసి సోదరి సోదరీమణులందరూ ఉన్నతమైన స్థానాల్లో ఉండాలని ఆర్డినెన్స్ ద్వారా రిజర్వేషన్ అమలు చేయాలని చూసి క్యాబినెట్ ఆమోదించే గవర్నర్‌దగ్గరికి పంపించడం జరిగింది. గవర్నర్ ఆమోదం ఇంకా లభించకపోవడంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రివర్యులు బట్టి విక్రమార్క, మహేష్ కుమార్‌గౌడ్, మీనాక్షినటరాజన్, మరియు మంత్రులు, ఎమ్మెల్యేలు, బీసీ సంఘాలసభ్యులు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీ, రిజర్వేషన్ ఆమోదించాలనిధర్నా చేస్తున్నామనిదేవరకద్ర ఎమ్మెల్యే జీ.మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. అనంతరం ఢిల్లీలో ఎమ్మెల్యే జిమధుసూదన్‌రెడ్డిని, దేవరకద్ర, కౌకుంట్ల, చిన్నచింతకుంట మండలాలకాంగ్రెస్ పార్టీ యువజన సభ్యులు, అధ్యక్షులు, ఓటీసీ అధ్యక్షులు, యువ నాయకులు కలిసి ధర్నాలో పాల్గొన్నారు.



జంతర్ మంతర్ వద్ద ధర్నాలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్

## పిల్లలకు నులిపురుగుల మాత్రలు వేయించాలి

### ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు శిరీష

**చిన్న చింతకుంట, ఆగస్టు6 ప్రభాతవార్త:** ఈనెల 11న నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని పిల్లల్లో నులిపురుగుల నివారణకు మాత్రలను తప్పనిసరిగా వేయించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు శిరీష బుధవారం తెలిపారు. జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు ఒక సంవత్సరం నుంచి 19 సంవత్సరాలు నిండిన బాలలకు నులిపురుగుల నివారణకు గాను ఆల్బెండజోల్ మాత్రనువేయించాలన్నారు. నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమానికి తహసిల్దార్ ,ఎంపీడీవో, ఎంఈఓ, ఐసిటిసి సిబ్బంది, ఉన్నతపాఠశాల, కేజీబీవీ, జూనియర్ కళాశాల లకు సంబంధించిన అధికారులందరూ టాస్క్ ఫోర్స్‌గా ఏర్పడి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లను తహసిల్దార్ ఎల్లన్నకు కు వివరించినట్లు ఆమె తెలిపారు. ఎన్ డిడి ప్రకారం ఒకటి నుంచి 19 సంవత్సరాల పిల్లలు 7733 మంది ఉన్నారని ఆమె తెలిపారు. వీరందరికీ తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలువేయించాలని ఆమె కోరారు.

## అనుమతులను నిర్దేశిత గడువులోగా మంజూరు చేయాలి

### ■ నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట ప్రతినిధి, ఆగస్టు6 ప్రభాతవార్త:** జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక మండలి సమావేశం బుధవారం రోజు కలెక్టర్ ఛాంబర్‌లో పరిశ్రమల శాఖఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా పరిశ్రమల ప్రోత్సాహకకమిటీ సమావేశానికి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ హాజరై వారు మాట్లాడుతూ జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ టిజి ఐపాస్ ద్వారా పరిశ్రమల స్థాపనకు వివిధ శాఖల నుండి మంజూరు చేయవలసిన అనుమతులను నిబంధనల మేరకు నిర్దేశిత గడువులోగా మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. పరిశ్రమల స్థాపనకు 23 దరఖాస్తులు రాగా వాటిలో వివిధ శాఖల నుండి అనుమతి పొందిన 16 మంజూరుకు డిపిసి కమిటీలో ఆమోదం తెలిపారు. జిఎం భరత్ రెడ్డి, నర్సింగ్‌రావు, జి.మేఘ గాంధీ ఆర్‌టిఓ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## భూ భారతి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

### ■ గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్

**గద్వాల టౌన్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి కార్యక్రమంలో వచ్చిన ఆర్జీలను సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తహసీల్దార్లను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాలులో భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులపై ఒక్కో మండలం వారీగా తహసిల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి. ఎంత మందికి నోటీసులు ఇచ్చారు , క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివరాలనుఅడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం జరుగుతున్న మండలాల తహసీల్దార్లను, జాప్యానికి గల కారణాలు ఏమిటని ప్రశ్నించారు. భూ భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులపై క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించి, ఆన్‌లైన్‌లో నమోదు చేసినవన్నీ తక్షణమే డిస్పోజ్ చేయాలని ఆదేశించారు. దరఖాస్తుల తిరస్కరణను స్పష్టమైన కారణాలతో రికార్డుచేయాలని అన్నారు. మీసేవ ద్వారా 2024 సంవత్సరం వరకు దరఖాస్తు చేసిన వివిధ సర్టిఫికెట్లు పెండింగ్‌లో ఉంచకుండా ఒక వారం లోపల పరిష్కరించాలని అన్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న రేషన్ కార్డుల దరఖాస్తులలో చాలా వరకు పరిష్కరించగా, మిగిలినవి కూడాతక్షణమే పూర్తి చేసి, కొత్తరేషన్ కార్డుల మంజూరు, సభ్యుల చేర్పులు, తొలగింపులు వంటి అంశాలను త్వరితగతిన పరిశీలించి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)లక్ష్మీనారాయణ, ఆర్.డి.ఓ. అలివేలు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డు ఏడీరామ్‌చందర్, తహశీల్దార్లు పాల్గొన్నారు.



అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్న కలెక్టర్ సంతోష్

## ప్రభుత్వ బడుల్లో ప్రీ ప్రైమరీ ప్రారంభం

**ఊట్కూర్, ఆగస్టు 6 ప్రభాతవార్త:** ప్రాథమిక పాఠశాల శ్రీరామ్ నగర్ ఉట్కూరులో ప్రీ ప్రైమరీ పాఠశాల ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కె.మాధవి, మాట్లాడుతూ ప్రభుత్వ బడులలో ప్రీప్రైమరీ పాఠశాలలను ప్రారంభించడం వల్ల ప్రాథమిక పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించడానికి అవకాశం ఏర్పడిందని ప్రతి ఒక్క తల్లి తండ్రి ప్రీ ప్రైమరీ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించాలని కోరడం జరిగింది. జిహెచ్‌ఎం, కుసుమ కుమారి, పాఠశాల చైర్మన్ కృష్ణవేణి, జోగిని వ్యతిరేక సమితి జిల్లా సమన్వయకర్త హాజమ్మ, పాఠశాల హెచ్‌ఎం తిప్పన్న ఉపాధ్యాయులు బన్నేష్, అరుణ, నరసింహ సిఆర్‌పి భీమన్న, గ్రామ పెద్దలు కె.నారాయణ, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్

**దామరగిద్ద, ఆగస్టు6 ప్రభాతవార్త:** దామరగిద్ద మండల పరిధిలోని మద్దెలబీడ్ గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను భీష్మరాజ్ ఫౌండేషన్ సభ్యులతో కలిసి బుధవారం భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రాజ్ కుమార్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పాఠశాలఉపాధ్యాయులు రాజ్‌కుమార్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, భీష్మరాజ్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## మహా సంపర్క్ అభియాన్ ఇంటింటి ప్రచారం

**ఊట్కూర్, ఆగస్టు 6 ప్రభాతవార్త :** ఉట్కూరు మండల కేంద్రంలోని శివాజీనగర్‌లో మహాసంపర్క్ అభియాన్‌లో భాగంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం భాస్కర్, ఇంటింటికి కేంద్ర ప్రభుత్వ పథకాలను 11 సంవత్సరాల కాలంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కల్పించిన సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించి కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చంద్రశేఖర్‌గౌడ్, జిల్లా దళిత మోర్చా ప్రధాన కార్యదర్శిగోపాల్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు భరత్ , మాజీ మండల అధ్యక్షులు రమేష్, సీనియర్ నాయకులు ఆశప్ప, రఘు, రణవీర్, రోషనప్పశాంత కుమార్ గౌడ్, జి.హనుమంతు, తిమ్మప్ప, బూత్ అధ్యక్షులు నరేష్, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమాజ సేవలో విద్యార్థులు భాగస్వాములు కావాలి

**నారాయణ పేట, ఆగస్టు 6 ప్రభాతవార్త:** బుధవారం రోజు స్థానిక చిట్టెంనర్సి రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రథమ సంవత్సర విద్యార్థులకు ఓరెంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డా. మెర్సీ వసంత మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సామాజిక సేవలో భాగస్వాములు కావాలని అన్నారు విద్యార్థులు తమవంతుగా దేశం కోసం పాటుపడాలని వారుకోరారు. కళాశాలలో 4 ఎన్ఎస్ఎస్ యూనిట్లు ఉన్నాయని అన్నారు. బిఏ ,బీకాం, బీఎస్సీ విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లుగా చేరిగ్రామీణ ప్రాంతంలో ఉన్న సమస్యలపై అవగాహన పెంచుకొని ప్రజలలో అవగాహన తీసుకొచ్చేందుకు తమ వంతు పాత్రను పోషించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జి.రంగారెడ్డి, ఏ.భాస్కర్‌రెడ్డి, జి.శ్రీనివాస్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు డా. సెఫిక్ హైమద్, బి. కృష్ణారెడ్డి, నిర్మల, సంగీత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

**నారాయణ పేట ,ఆగస్టు 6 ప్రభాతవార్త :** నారాయణపేట మండల పరిధిలోని జాజాపూర్ గ్రామంలో మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు భారతి పంచాయతీ కార్యదర్శి సుమలత, సూపర్వైజర్ గీత మాట్లాడుతు తల్లిపాల ప్రముఖ్యతను, తల్లి తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు అలాగే తల్లి పాలు బిడ్డకు ఎంత అవసరమో తెలియజేయడానికి వారోత్సవాలు నిర్వహిస్తున్నారని, బిడ్డకు ఆరు నెలల వరకు తల్లి పాలు తప్ప ఏ ఇతర ద్రవపదార్థాలు తాగించకూడదని బిడపుట్టిన గంటలోనే తల్లి యొక్క పసుపు రంగుచిక్కటి పాలు ముర్రుపాలు అమృతం లాంటివని పేర్కొన్నారు. వీటి ద్వారా బిడ్డకు అతి ముఖ్యమైన పోషకాలు లభిస్తాయని తల్లిపాలు బిడ్డ శరీరానికి, మెదడు కూడా పోషణను ఇస్తుందన్నారు. తల్లి పాలలో వున్న పోషక గుణాలు మరి ఏ ఇతర పాలల్లో వుండవని స్పష్టం చేశారు. మరి ముఖ్యంగా తల్లిపాలు శిశువును న్యుమోనియా, అతిసార వ్యాధి వంటి ప్రమాదకరమైన వ్యాధులనుండి కాపాడుతుందనిచెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పద్మజ సీతారాం, ఫర్హత్ బేగం, ఏ.ఎన్.ఎమ్ అరుణ, మహిళా సాధికారత కేంద్రం జిల్లా సమన్వయకర్త నర్సింహులు, జెండర్ స్పెషలిస్టులు అనిత, నరసింహ, అంగన్‌వాడీ టీచర్లు సంయుక్త, ఆశమ్మ, ఉషారాణి, కమలమ్మ, బాలింతలు మరియు గర్భిణీలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడులు ప్రగతికి పట్టు గొమ్మలు



ప్రభుత్వ పాఠశాలలో తన కూతురిని అడ్మిషన్ చేయిస్తున్న శశిధర్‌రెడ్డి

**ఊట్కూర్, ఆగస్టు 6 ప్రభాతవార్త :** ఉట్కూరు మండలం వల్లంపల్లి గ్రామంలోప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న శశిధర్‌రెడ్డి, అదే పాఠశాలలో ఫ్రీ ప్రైమరీ క్లాసులో తన కూతురు సమన్వితను అడ్మిషన్ చేయించి, ప్రభుత్వ బడులు ప్రగతికి పట్టు గొమ్మలు అనే విషయం అందరికీ అర్థం కావాలని, ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలోనే తమ పిల్లలను అడ్మిషన్ చేయించాలని అందరికీ నాణ్యమైన విద్య అందాలని కోరుకున్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరాలి

### బిజెపి రాష్ట్ర నాయకులు మండికారి బాలాజీ

**ఉప్పునుంతల, ఆగస్టు6 ప్రభాతవార్త:** వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపికి పట్టం పట్టాలని, నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగరాలని బిజెపి రాష్ట్ర నాయకులు మండికారి బాలాజీ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని రాయిచ్చాడు గ్రామంలో గడపగడపకు బిజెపి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అందించిన సహకారంతో రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందని, వాటి పట్ల బిజెపి కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వచ్చేలా ప్రతి కార్యకర్త చేయాలని ఆయన సూచించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి భారతీయ జనతా పార్టీకి అండగా నిలిచే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు మండికారి బాలాజీతో పాటు బిజెపి జిల్లా కార్యదర్శి సైదులు యాదవ్, అచ్చంపేట మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, బిజెపి గ్రామ కమిటీ అధ్యక్షుడు సొంట రవి, మండల ప్రధాన కార్యదర్శి మొగిలి అంజి, బిజెపి సీనియర్ నాయకులు బాలకృష్ణ యాదవ్, శ్రీను, శివ, మధు, శివ, హరీష్ తదితరులు పాల్గొన్నారు.



నారాయణపేటలో : నివాళులర్పిస్తున్న జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



ఉప్పునుంతలలో: ప్రొ॥ జయశంకర్‌కు నివాళులర్పిస్తున్న దృశ్యం



కోయిలకొండలో: ప్రొ॥ జయశంకర్‌కు నివాళులర్పిస్తున్న దృశ్యం



జడ్చర్లలో: ప్రొ॥ జయశంకర్‌కు నివాళులర్పిస్తున్న దృశ్యం



చిన్నచింతకుంటలో: ప్రొ॥ జయశంకర్‌కు నివాళులర్పిస్తున్న దృశ్యం



ఇటిక్యాలలో: ప్రొ॥ జయశంకర్‌కు నివాళులర్పిస్తున్న దృశ్యం





మక్తల్ టౌన్‌లో: ప్రొ॥ జయశంకర్‌కు నివాళులర్పిస్తున్న దృశ్యం

స్వరాష్ట్ర సాధన కోసం అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడు ఆచార్య జయశంకర్‌కు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆచార్య జయశంకర్ జీవిత చరిత్ర సంబంధించిన ముఖ్యమైన ఘట్టాలను జిల్లాల ఉన్నతాధికారులు స్మరించారు.



నారాయణ పేటలో : నివాళులర్పిస్తున్న బిఆర్ఎస్ నాయకులు





ఊట్కూర్‌లో : ప్రొ॥ జయశంకర్‌కు నివాళులర్పిస్తున్న దృశ్యం



అచ్చంపేటలో : ప్రొ॥ జయశంకర్‌కు నివాళులర్పిస్తున్న దృశ్యం

## వైభవంగా శ్రావణ పవిత్రోత్సవాలు ప్రారంభం

**చిన్న చింతకుంట, ఆగస్టు6 ప్రభాతవార్త:** పల్లె ప్రజల ఆరాధ్య దైవంగా కొలవబడుతూ పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి ఆలయంలో శ్రావణ పవిత్రోత్స వాలు బుధవారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి.శ్రావణ శుద్ధ త్రయోదశి పూర్వాషాడ నక్షత్ర యుక్త ఉదయం యాగశాల మండపాలంకరణతో పవిత్ర ఉత్స వాలు ప్రారంభమయ్యాయి.వేద పండితులు శాస్త్రక్తంగా పూజలను నిర్వహించారు. దేవస్థాన చైర్మన్ గోవర్ధన్ రెడ్డి ఆలయ అర్చకులు, వాయిద్య కారులకు వస్త్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు భాస్కరాచారి, కమలాకర్, నాగరాజు, బాదం వెంకటేశ్వర్లు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## పేట కొడంగల్ ఎత్తిపోతల పథకంపై అసత్య ఆరోపణలు మానుకోవాలి

**నారాయణ పేట, ఆగస్టు 6 ప్రభాతవార్త :** నారాయణ పేట పట్టణ కేంద్రంలో జిల్లా జల సాధన సమితి కోకన్వీనర్ హెచ్.నర్సింహ మాట్లాడుతూరైతులకు సాగునీరు మరియు త్రాగునీరు అందించే మక్తల్ నారాయణ పేట కొడంగల్ ఎత్తిపోతల పథకం పై రాష్ట్రంలోని కొందరు నాయకులు అసత్య ఆరోపణలు చేస్తూ జిల్లా రైతులకు సాగునీరు రాకుండా విష ప్రచారం చేస్తున్నారని ఈ ఎత్తిపోతలకు 23 మే 2014 లోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుమతులు, డిపిఆర్ విడుదల చేసి పైపులైన్ సర్వేచేసి రాళ్ళు కూడా పాతరుఅని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ యొక్క తప్పుడు నిర్ణయాల వల్ల నేటికి సాగునీరు రాలేదని అన్నారు.ఒకవేళ న్యాయంగా ఆనాడే ఈ ఎత్తిపోతలపూర్తి చేసిఉంటే నేడు జిల్లా మొత్తం సస్యశ్యామలం అయ్యేది అని అన్నారు.జూరాలలోని నికర జలాలతో పేట జిల్లా కు సాగునీరు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పనులు ప్రారంభిస్తే కొందరు రాజకీయ స్వార్థం కోసం రైతులకు మరొకసారి అన్యాయం చేయాలను చూస్తున్నారని బాధ వ్యక్తం చేశారు.జిల్లాలోని మేధావులు,అన్ని పార్టీల నాయకులు రాజకీయాలు పక్కకు పెట్టి ఈఎత్తిపోతల తొందరగా పూర్తిఅవుటకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఉత్తర తెలంగాణ,ఆంధ్ర, రాయలసీమ నాయకులు ఎత్తిపోతలు, రిజర్వాయర్లు, ప్రాజక్టులు పూర్తి చేయుటకు అన్ని పార్టీల నాయకులు కలిసి కట్టుగా పనిచేసినట్లు ఉమ్మడి పాలమూరు జిల్లా నాయకులు,వేదవులు అందరూ మక్తల్ నారాయణ పేట కొడంగల్ ఎత్తిపోతల పాలమూరు రంగరెడ్డి ప్రాజెక్టులు పూర్తి చేపించి జిల్లా రైతులకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వంతో పని చేయించుకోవాలని కోరారు.

## పర్యావరణ పరిరక్షణ అందిరి బాధ్యత

**భూత్పూర్,ఆగస్టు 6,ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని గ్రీన్ ఎర్త్ మూవ్‌మెంట్ ప్రతినిధి విష్ణు అన్నారు.బుధవారం భూత్పూర్ మండలం అన్నాసాగర్ మండల పరిషత్ పాఠశాలలో పర్యావరణపై విత్తన బంతుల ఆవశ్యకతపై విద్యార్థులతో ఏర్పాటైన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ప్రతి చిన్న అవసరానికి ప్లాస్టిక్‌ను వాడుతూ పర్యావరణాన్ని పాడుచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్లాస్టిక్ రేణువులు మట్టి,నీటిలో చేరి క్యాన్సర్ కణాలకు దారి కల్పిస్తున్నాయని అన్నారు.ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా జ్యూట్ సంచులు వినియోగించాలని సూచించారు.మొక్కలు నాటడం వల్ల పర్యావరణంలో కాలుష్యం ఉండదని పేర్కొన్నారు.మొక్కలు నాటడం వల్ల పర్యావరణ కాలుష్యాన్ని కొంతవరకు నివారించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా విత్తన బంతులను విష్ణు విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు,ఉపాధ్యాయులు గుముడాల చక్రవర్తిగౌడ్, అన్నెలియోన్, శారద,విజయలక్ష్మి,గ్రీన్ ఎర్త్ ప్రతినిధి చెన్ని తదితరులు పాల్గొన్నారు.

## శ్రీభక్త మార్కండేయ పల్లకిసేవ ఉత్సవాలు

**నారాయణ పేట, ఆగస్టు 6 ప్రభాతవార్త:** నారాయణపేట పట్టణ కేంద్రంలో సుభాష్ రోడ్ లో గల మార్కండేయ ఆలయం లో నిర్వహించే పల్లకి సేవ కార్యక్రమం లో పద్మశాలి కుల భాంధవులకు పట్టణ ప్రజలకు శ్రీ భక్త మార్కండేయ స్వామి పల్లకి సేవ మహోత్సవానికి ఆహ్వానిస్తూ,స్వామి వారి పూజ కార్యక్రమలో పాల్గొనాలని కోరారు ఇందులో భాగంగా ప్రతి ఏటా జరిగే విధంగానే ఈ ఏడాది కూడా స్వామి వారి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని దేవాలయ కమిటీ నిర్ణయించింది.కొన్ని తరాలుగా జరుగుతున్న ఉత్సవాల్లో పద్మశాలి కులభాంధవులు చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ కలిసి పాల్గొనాలని, స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరుకుంటున్నారూ స్వామి వారీ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్టు కమిటీ సభ్యులు తెలిపారు. ఇందులో భాగంగా తేదీ 8 శుక్రవారం రోజురాత్రి గం,9:30 ని,లకు భజన కార్యక్రమంతో మొదలు పెట్టి అదే రోజు రాత్రి జాగరణ కార్యక్రమం జరుపబడును. తేదీ9 శనివారం నాడు ఉదయం9 గంటలకు హోమం మరియు హోమం అనంతరం యజ్ఞోపతారిని జంజం ధారణ, సాయంత్రం 4 గంటలకు స్వామి వారి పల్లకి సేవ ఊరేగింపు దేవాలయం నుండి బయలుదేరి చౌక్ బజార్ మీదుగా శ్రీ అనంతశయన దేవాలయం వరకు వెళ్లి దర్శనం గావించి తదుపరి అదే దారి గుండా మార్కండేయ దేవాలయం చేరుకుని మహా మంగళ హారతి తో కార్యక్రమం ముగుస్తుంది. కావున భక్తులు మరియు హిందూ బంధువులు,కుల భాంధవులు మహిళలు యువకులుఅధిక సంఖ్యలోభక్తులు పాల్గొనాలని తెలిపారు ఆలయ కమిటీ సభ్యులు ,అధ్యక్షులు డా,క్యాతన్ రఘునాథ్, ప్రధాన కార్య దర్శి క్యాతన్ తిలక్, ఉపాధ్యక్షులు సంబరి శ్రీను,తాటి కృష్ణ,కార్యవర్గ సభ్యులు నీలి శ్రీనివాస్,కర్లీ రాజశేఖర్ ఉన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- జడ్చర్ల మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి

**జడ్చర్ల, ఆగస్టు 6 ప్రభాతవార్త :** ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా డబ్బాల్లో వేసి మున్సిపల్ సిబ్బందికి అప్పగించాలని జడ్చర్ల మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి సూచించారు. మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డులో కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్‌రెడ్డితో కలిసి పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. ఇండ్ల మధ్య పేరుకు పోయిన చెత్తాచెదారాన్ని తొలగింప చేసి, బ్లీచింగ్ పౌడర్ చల్లి, దోమల మందును స్ప్రే చేయించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ఇళ్ల మధ్య మురుగునీరు నిల్వ ఉంచకుండా చూసుకోవాలని, కొబ్బరి బొండాలు, నీటి తొట్టిలు, పాడైపోయిన టైర్లలో మురుగు నీరు నిల్వ ఉంటే దోమలు వ్యాప్తి చెందే అవకాశం ఉందన్నారు. వాటిలో ఎక్కడైనా సమస్య ఉంటే మున్సిపల్స్ ఇబ్బందిని కానీ, తనను కానీ సంపాదించాలని సూచించారు.

## సైబర్ క్రైమ్స్‌పై అవగాహన కార్యక్రమం

**ఉట్కూరు, ఆగస్టు6 ప్రభాతవార్త:** ఉట్కూరు మండల కేంద్రంలోని స్థానిక జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో సైబర్ జాగరుక్ దివాస్‌లో బాగంగా పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్స్ కు సంబంధించిన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ కు సంబంధించి ,స్థానిక విద్యార్థులచే స్కిట్ ద్వారా సైబర్ క్రైమ్ ఎలా జరుగుతుందన్నది విద్యార్థులకు చేసి చూపించడం జరిగింది సైబర్ క్రైమ్స్ గురించి వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందించడం జరిగింది పాఠశాలకు సంబంధించిన ప్రధానోపాధ్యాయురాలు ఉపాధ్యాయులు ఎస్సై రమేష్, పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## పుట్టే పిల్లలకు తల్లిపాలు బలమైన పౌష్టిక శక్తి

**నారాయణపేట, ఆగస్టు6 ప్రభాతవార్త :** నారాయణపేట మండలం పరిధిలోని అపక్ పల్లి గ్రామంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో తల్లిపాల వార్షికోత్సవాలు నిర్వహించారు. ఆగస్టు ఒకటి నుంచి ఏడు వరకు తల్లిపాల వార్షికోత్సవాలు జరుపుకోవాలని డాక్టర్లు సూచించారు పుట్టిన బిడ్డ బలంగా ఉండాలంటే తల్లిపాలు ఎంతో శ్రేష్టమైనవని తల్లిపాల వల్ల తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారని అలాగే పుట్టిన పిల్లలకు తల్లిపాలే శ్రేష్టమైనవిగా వారు ప్రజలకు వివరించారు. కాబట్టి గర్భవతులు ముందుగా తల్లిపాలు కోసం డాక్టర్ల సూచనలు పాటించాలని అలా పాటిస్తే తల్లిపాలు పిల్లలకు సురక్షితమైనవిగా ఉంటాయని వారు అన్నారు. సృష్టిలో తల్లిపాల కన్నా మించిన ఔషధమైన శక్తి మందులు ఏవి లేవని వారు సూచించారు. పుట్టే పిల్లలకు తల్లిపాలు సురక్షితమైనవిగా వారు గర్భవతులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో డా.ఆదిత్య సూపరింటెండెంట్ డాక్టర్లు అక్షిత, గీత, మహేంద్ర వర్మ, పెడియాట్రిక్స్ రాకేష్ పెడియాట్రిక్స్, చందన, ఏఎన్ఎం ఆషా, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



ఔషధాల నిల్వను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

**బిజినేపల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త:** వర్షాకాలం సీజన్ కావడంతో వైద్య సిబ్బంది సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి అని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సూచించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు.వైద్యులు, సిబ్బంది యొక్క అటెండెన్స్ రిజిస్టర్‌ను పరిశీలించారు. డాక్టర్లు, వైద్య సిబ్బంది అందరూ రెగ్యులర్ విధులకు హాజరవుతున్నారా లేదా అని ఆరా తీశారు. ప్రతిరోజు ఓపికి ఎంత మంది వస్తున్నారు అని, ఇప్పటివరకు ఎంతమంది నమోదు అయ్యారని మెడికల్ ఆఫీసర్ శివకుమార్‌ని అడిగి తెలుసుకున్నారు. అన్నిమందులు అందుబాటులో ఉన్నాయా లేవా అని అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ,చికెన్ గునియా అంటువ్యాధులకు అవసరమైన మందులు నిల్వ ఉంచాలన్నారు. గ్రామాల్లో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలి అన్నారు. జిల్లా కలెక్టర్ ఆసుపత్రికి వచ్చిన పేషెంట్స్ వద్దకు వెళ్లి ఈ ఆసుపత్రిలో వైద్య సేవలు ఎలా ఉన్నాయని, మంచిగా చూస్తున్నారా అని పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు.మెడిసిన్‌బయటికి నుండి తెచ్చుకోమని వైద్య సిబ్బంది ఏమైనా చెప్పారా అనిఆరా తీశారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గదులు, పరిసరాలుశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఆసుపత్రి లోఇప్పటి వరకు ఎన్ని డెలివరీ కేసులు నమోదు అయ్యాయని ఎన్ని నార్మల్ ప్రసవాలుజరిగాయని, జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో సాధారణ ప్రసవాల సంఖ్యపెంచాలని, వైద్యులకు కలెక్టర్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, పేదప్రజల ఆరోగ్యాన్ని రక్షించేలా క్షేత్ర స్థాయిలో వైద్యులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

## బాధితులకు సఖి కేంద్రం అండగా నిలవాలి

- నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



రికార్డులు పరిశీలిస్తున్న కలెక్టర్

**నారాయణపేట ప్రతినిధి, ఆగస్టు 6 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలో ఉన్న సఖి కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డ్‌లను సఖి కేంద్రాన్ని ఆశ్రయించిన వారి వివరాలను పరిశీలించారు. బాధితులకు అందించిన న్యాయ, వైద్య, వసతి ఇతర సదుపాయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై సఖి కేంద్రానికి వచ్చే బాధితులకు అండగా నిలిచి వారికి న్యాయం చేయాలని సఖీ నిర్వాహకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సఖి నిర్వాహకులు పాల్గొన్నారు.

**వారానికి రెండుసార్లు ఫిజియోథెరపీ సేవలు పొందాలి : జిల్లా కలెక్టర్**

నారాయణపేట భవిత కేంద్రంలో బుదవారం రోజు నిర్వహించిన ఫిజియోథెరపీ క్యాంపును కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఫిజియోథెరపీసేవలు పొందుతున్న దివ్యాంగురాలైన విద్యార్థినీ తండ్రితో మాట్లాడినారు. ప్రతిరోజు విద్యార్థిని పాఠశాలకు పంపటానికి విద్యార్థి తండ్రితో సూచించారు. వారానికి రెండుసార్లు ఫిజియోథెరపీ సేవలు పొందవలసిందిగాసూచించారు.భవిత కేంద్రంలో జరుగుతున్న సివిల్ పనులను పరిశీలించారు. తొందరగా సివిల్ వర్క్ అన్నీ కూడా పూర్తి చేయడానికి భవిత కేంద్రంలోని గోడలపైన బొమ్మలు వేయటానికి చర్యలు తీసుకో వాల్సిందిగా డిఇఓ గోవిందరాజు, ఇంజనీర్ రాములుకు సూచించడం జరిగినది.

## రైల్వే కంకర, రోడ్డు వేయడానికి మేము ఒప్పుకోము

- మార్కెట్ ధర చెల్లించాలని రైతులు డిమాండ్
- భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది: జిల్లా అదనపు కలెక్టర్ నరసింహారెడ్డి, ఆర్డిఓ నవీన్



పుట్టపల్లి గ్రామ రైతులతో చర్చిస్తున్న ఆర్డీవో , అదనపు కలెక్టర్

**దేవరకద్ర,ఆగస్టు6 ప్రభాతవార్త:** కౌకుంట్ల మండల శివారు భూములలో భూములు కోల్పోతున్న రైతులకు సత్వర న్యాయం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా అదనపు కలెక్టర్ నరసింహారెడ్డి, ఆర్డిఓనవీన్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం కౌకుంట్ల మండల కేంద్రంలోని రైతు వేదిక దగ్గర భూములు కోల్పోయిన రైతుల అవార్డు, విచారణ నిమిత్తం రికార్డులను పరిశీలించారు. భూములు కోల్పోయిన రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. రైతులకు ప్రభుత్వం న్యాయం చేస్తుందని అదనపు కలెక్టర్ తెలిపారు. భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లిస్తుందని పేర్కొంటుండగా,మార్కెట్ ధర చెల్లించాలని కౌకుంట్ల రైతులు డిమాండ్ చేశారు. అనంతరం పుట్టపల్లి గ్రామ శివారులో భూములు కోల్పోతున్న రైతులతో అదనపు కలెక్టర్, ఆర్డిఓ,తాహసిల్దార్ చర్చించారు. పుట్టపల్లి గ్రామ రైతులు అధికారులతో మాట్లాడుతూ రైల్వే డంబ్లింగ్ వేయుటకు మేము ఒప్పుకుంటాము కానీ రైల్వే కంకర,రోడ్డు వేయడానికి మా భూములు తీసుకుంటామంటే మేము ఒప్పుకోము అని పుట్టపల్లి రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.మీ సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో నవీన్, రైల్వే ఏఈ రవి, మండల తాహసిల్దార్ సుందర్‌రాజ్, ఆర్ఐ ఖదీర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు, పుట్టపల్లి, కౌకుంట్ల, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో చర్చించాలి

**బీసీ రిజర్వేషన్లకు నా సంపూర్ణ మద్దతు వుంటుంది : గద్వాల ఎమ్మెల్యే కృష్ణ మోహన్‌రెడ్డి**



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

**గద్వాల టౌన్ ఆగస్టు 6, ప్రభాతవార్త:** బీసీ రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో చర్చించాలని, బీసీ రిజర్వేషన్లకు ఎల్లప్పుడూ నా సంపూర్ణ మద్దతు వుంటుందని ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అసెంబ్లీలో తీర్మాణం చేసిన సందర్భంలో నేను కూడా నా సంపూర్ణ మద్దతు తెలుపడం జరిగిందన్నారు. నేడు ఢిల్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఢిల్లీలో ధర్నా కార్యక్రమంలో నిర్వహిస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రులకు, ఎమ్మెల్యేలకు నా సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ స్పందించి కేంద్రం కూడా వెంటనే బీసీల బిల్లుకు మద్దతు తెలిపాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా పేదల సొంతింటి కల నెరవేర్చడం లో భాగంగా గద్వాల నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందని, పనులు వేగంగా జరుగుతూ ఇండ్ల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు. గద్వాల నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ భవనాలు, సబ్ స్టేషన్లు నిర్మాణాలకు సుమారు 40ఎకరాల 20 గుంట భూమి కేటాయిస్తూ జిఓలు జారీ చేసిందని వివరించారు. ధరూరు మండలంలో గుడెందొడ్డి,పెద్దపాడు గ్రామాల్లో,మల్దకల్ మండలంలో ఉలిగేపల్లి, కుర్తిరావల్ చెరువు, గట్టు మండలంలో తుమ్మలచెరువు,రాయపురం గ్రామాల్లో, కేటిదొడ్డి మండలంలో సోంపురం గ్రామాల్లో మొత్తం 7విద్యుత్ సబ్ స్టేషన్లు నిర్మాణం కోసం18.7 కోట్లు మంజూరు కావడంజరిగిందన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీ, ఇంచార్జ్ మంత్రి దామోదర్ రాజనర్సింహకి, జిల్లా జూపల్లి కృష్ణారావుకి, వాకిటిశ్రీహరి, వివిధ శాఖలమంత్రులకు, కృతజ్ఞతలు తెలిపిరు. త్వరలోనే ఆయా కార్యాలయాల నిర్మాణాలను పూర్తి చేసి ప్రజల సౌకర్యార్థము అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, మాజీ కౌన్సిలర్స్ మురళి, మాజీ సర్పంచ్ రఘువర్ధన్ రెడ్డి, నాయకులు గద్వాల తిమ్మప్ప, ప్రభాకర్ గౌడ్,కురుమన్న, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యా కిట్ అందజేత

**జడ్చర్ల, ఆగస్టు 6 ప్రభాతవార్త:** డాక్టర్ బి.ఆర్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల టీఎస్ కేసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 30 రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులకు ఉద్యోగ కల్పనకు ఉపకరించే విద్యా కిట్‌ను కళాశాల ప్రిన్సిపల్ ప్రొ॥ జి. సుకన్య అందజేశారు. ఈ విద్యా కిట్ తృతీయ సంవత్సర విద్యార్థినులకు ఉద్యోగ సాధనకు అవసరమయ్యే అభ్యసనాలను, భావ వ్యక్తీకరణ, కమ్యూనికేషన్ కి సంబంధించిన సామర్థ్యాలను, లోటుపాట్లను తెలుసుకునే విధంగా కిట్ ను తయారు చేశారు. ఈ కిట్ ద్వారా విద్యార్థులందరూ ఉద్యోగ సాధనకు అవసరమైన సామర్థ్యాలను మెరుగుపరుచుకునేందుకు ఉపకరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా. వి. శ్రీనివాస్, టిఎస్‌కేసి కోఆర్డినేటర్ డా. బి. నాగలక్ష్మి, ఉమీద్ శిక్షకులు ప్రియాంక, శిరీష, టీఎస్ కేసి మెంటర్ వీర ప్రతాప్ పాల్గొన్నారు.

## రూ. 2లక్షల బీమా చెక్కు అందజేత

**ఇటిక్యాల, ఆగస్టు 6 ప్రభాతవార్త :** మండల పరిధిలోని రాజశ్రీ గార్లపాడు గ్రామానికి చెందిన రాము మృతి చెందడంతో నామిని అయిన పెద్ద భీముడు కు తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ రాఘవేంద్ర రెడ్డి చేతుల మీదుగా 2 లక్షల బీమా చెక్కును నామినికి అందజేశారు. ఈ సందర్భంగా మేనేజర్ రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ.. రాము తన బ్యాంకు ఖాతాలో 436 రూపాయలతో ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా ఇన్సూరెన్స్ చేసుకోవడం ద్వారా 2 లక్షల రూపాయలు పొందడం జరిగిందని అలాగే గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో అందించే వివిధ రకాల సేవలు సౌకర్యాలపై ప్రజలకు వివరించారు.మొబైల్ బ్యాంకింగ్, ఇంటర్నెట్ బ్యాంకింగ్,ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజనలో అర్హులైన ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు.అలాగే బ్యాంకులోతీసుకున్న రుణాలను సక్రమంగా చెల్లించాలని ఏటీఎం కార్డు, రూపే కార్డులను వినియోగించు కోవాలని అంతేకాక మోసపూరిత ఫోన్ కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని ఇతరులకు మన యొక్కసమాచారాన్ని వివరాలను చెప్పకూడదన్నారు.బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ సాయికుమార్, సిఎఫ్ఎల్ కౌన్సిలర్స్ మధు కృష్ణ ,రవి సాగర్, యుగేందర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రపంచ చేనేత దినోత్సవాన్ని జయప్రదం చేయండి

**నారాయణపేట్ టౌన్, ఆగస్టు 6 ప్రభాతవార్త:** నేటి ప్రపంచ చేనేత దినోత్సవ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని చేనేత సంఘం జిల్లా అధ్యక్షులు జన్నుఆంజనేయులు, శ్రీనివాస్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 10 గంటలకు అంబేద్కర్ చౌరస్తా నుండి చేనేత కార్మికులర్యాలీ ఆర్డీవో కార్యాలయం వరకు ఉంటుంద న్నారు. అనంతరం చేనేత కార్మికుల సమావేశం ఉంటుందన్నారు. జిల్లాలోని చేనేత సహకార సంఘలు మాస్టర్లు, వివార్స్ చేనేత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఘనంగా వన మహోత్సవం

**పెబ్బేరు, ఆగస్టు6 ప్రభాతవార్త:** పెబ్బేర్ మున్సిపాలిటీలో తెలంగాణ మోడల్ స్కూల్ కళాశాల నందు బుధవారం రోజు వనమహోత్సవం కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెబ్బేరు పట్టణ ఎస్సై దివ్యరెడ్డి, మండల విద్యాధికారి జయరాములు పాల్గొన్నారు.ఎస్సై దివ్య రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చెట్లు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని తద్వారా ప్రకృతి సమతుల్యాన్ని కాపాడ వచ్చని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డా. తూర్పింటి నరేష్ కుమార్ మాట్లాడుతూ మొక్కలే మానవ సమాజానికి రక్షణ కవచాలని ప్రతి ఒక్కరూ కనీసం ఐదు మొక్కలు నాటాలని,మొక్కలే భూతాపంలాంటి వాటికి నిరోధకాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హరితహారం కమిటీ నిర్వాహకులు ఫకీరయ్య, రమేష్, డాక్టర్ సిడి బుచ్చయ్య, కమలాకర్ రెడ్డి,అధ్యాపకులు చిన్నగోపాల్ చిన్నయ్య, మోసిన్, విజయలక్ష్మి, మంగయ్య,నాగమణి,గంగాధర్, నరసింహులు, ఖదీర్, రవి కుమార్, హఫీజ్, సాహిత్య,స్వాతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులకు ఉచితంగా మినుములు పంపిణీ

**పెబ్బేరు, ఆగస్టు 6 ప్రభాతవార్త :** పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామ క్లస్టర్ రైతువేదికలో నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ మిషన్లో భాగంగా 350మంది రైతులకు ఉచిత మినుముల (బ్లాక్ గ్రామ్) విత్తనాలను పంపిణీ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 శాతంతో వీటినిఉచితంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, వ్యవసాయ అధికారి షేక్ మున్నా, ఏఈఓ ప్రశాంత్, హార్టికల్చర్ అధికారి కృష్ణయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటసాగర్, నాయకులు సురేందర్ గౌడ్, దయాకర్ రెడ్డి, రామన్ గౌడ్, వెంకటేశ్వర్ రెడ్డి, కురుమన్న రైతులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## 20న బహిరంగ వేలములు

**చిన్న చింతకుంట, ఆగస్టు 6 ప్రభాతవార్త :** మండల పరిధిలోని అమ్మాపూర్ సమీపంలో దేవరగట్టులోని కాంచన గుహలో వెలసిన శ్రీ కురుమూర్తి స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు 2025, 26 సంవత్సరానికి గాను వివిధ వ్యాపారాలు కొనసాగించేందుకు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 20న బహిరంగ వేల ములు నిర్వహిస్తున్నట్లు దేవస్థానం చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డ,ఈవో మహేశ్వర్‌రెడ్డి బుధవారం ఒకప్రకటనలో తెలిపారు.ఈ బ్రహ్మోత్సవాలలో టెంకాయల విక్రయం, తలనీలాలు సేకరణ, లడ్డు, పులిహోర ప్రసాదం అమ్మకాలు, పూలు, పూలదండలు పూజా సామాగ్రి విక్రయాలు, టెంకాయ చిప్పల సేకరణ దుకాణదారులకు విద్యుత్తు, లైటింగ్ ,వసతి కల్పించుట, రంగులరాట్నం ఎగ్జిబిషన్లకు ఏర్పాటుకు సంబంధించిన టెండర్లను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఆసక్తి ఉన్న టెండర్ దారులు పాల్గొనాలని వారు తెలిపారు. పూర్తి వివరాలకు దేవస్థానం అధికారులను సంప్రదించాలని వారు కోరారు.

## ఐఐటీ తిరుపతిలో సీటు సాధించిన అమృత

**మానవపాడు,ఆగస్టు6 ప్రభాతవార్త:** వడ్డేపల్లి మున్సిపాలిటీ శాంతినగర్ పట్టణంలో శ్రీరాఘవేంద్ర హైస్కూల్ పూర్వ విద్యార్థిని అమృత అత్యంత ప్రతిష్టాత్మకమైన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)తిరుపతిలో సీటు సాధించి గర్వకారణంగా నిలిచారని పాఠశాల డైరెక్టర్ వీర గోవర్ధన్ రెడ్డి బుధవారం తెలిపారు. విద్యార్థిని అమృత జేఈఈ అడ్వాన్స్ 2025 పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభనుకనబరిచి సీటు సాధించడం అభినందనీయమన్నారు.విద్యార్థిని తమ పాఠశాలలో 2022, 2023 బ్యాచ్‌లో పదవతరగతి చదువుకున్నట్లు ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల ప్రతిభను వెలికి తీసి వారికి మార్గనిర్దేశం చేస్తూ ఉన్నత స్థాయికి తీసుకెళ్లే దిశగా ఎల్లప్పుడూ ప్రయత్నం చేస్తామని తెలిపారు. పాఠశాల డైరెక్టర్ వీర శ్రీనివాస్ రెడ్డి, కరస్పాండెంట్ వంశీనాథ్‌రెడ్డి, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం అమృతకు అభినందనలు తెలిపారు.